నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 23

శుక్రవారం, అక్టోబర్ 17, 2025 , పేజీలు - 12 వెల: 2/-






# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కర్నూలు,అక్టోబర్ 16:** జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూ పించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్బరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' మిగతా2లో...



## మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

**సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే...**

**21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు**

**కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు**

**కర్నూలు, అక్టోబర్ 16:** సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మిగతా2లో...

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

**కొండా సురేఖకు మీనాక్షి మీనాక్షి నటరాజన్ హెచ్చరిక**



**హైదరాబాద్,అక్టోబర్16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు...హాజరు కాని కొండా సురేఖ



**హైదరాబాద్,అక్టోబర్16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల మిగతా2లో...


2లో

## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?**

**చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా**

**చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం**

**ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి**

**లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జనార్ హెచ్చరిక**

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**


2లో



## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

**ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు**

**లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావో యిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవ హరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపో యారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

**- ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు**




**హైదరాబాద్,అక్టోబర్16:** జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు మిగతా2లో...


2లో

## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ**

**పాత పద్దతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన**

**హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం**

**50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య**

**ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ**

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.

ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం – షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**

**శ్రీశైలం, అక్టోబర్ 16:** కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో



కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికా ర్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనాననంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్క రించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**న్యూఢిల్లీ: అక్టోబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి



విచారణ చేపట్టాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని చెప్పింది. 50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని కొట్టివేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. స్టేను ఎత్తి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌పీ వేసింది. అయితే ప్రభుత్వ వాదనలు వినడాని కంటే ముందే తమ వాదనలను కూడా పరిగణనలోకి హైకోర్టులో పిటిషనర్ మాధవరెడ్డి ఇప్పటికే కెవియట్ పిటిషన్ వేశారు.

# మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ధి పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్ధిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు.పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశనుక్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**హైదరాబాద్,అక్టోబర్16:** వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు.



# మణుగూరులో పర్యటించిన ఏఐసిసి పరిశీలకుడు జాన్సన్ అబ్రహాం









చర్చ, మణుగూరు:ఏఐసీసీ పరిశీలికుడు జాన్సన్ అబ్రహం బుధవారం మణుగూరులో పర్యటించారు. ఆయనకు శాసన సభ్యులు పొదెం వీరయ్య, పాయం వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్‌హౌజ్‌లో సంఘటన్ సృజన అబియోగన్ సమావేశం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పోటీకి ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. డిసిసి అధ్యక్ష పదవికి అశ్వాపురం మండలానికి చెందిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీ జెండాని నా అజెండాగా మల్చుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినైన తనకు కాంగ్రెస్ పెద్దలు డిసిసి పదవి ఇవ్వాలని కోరారు.

# బీసీ బంద్‌లో అన్ని వర్గాలు పాల్గొనాలి: సీపీఐ





చర్చ, మణుగూరు:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్ తో బీసీ సంఘాలు ఈనెల 18న ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపునకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పట్టణ, మండల కార్యదరుశలు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబులు తెలిపారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంద్‌కు మణుగూరు పట్టణ వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి వియవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోఅత్యధిక జనాభా కలిగిన బీసీలక అవసరమైన మేరకు రిజర్వేషన్ లేకపోవటంతో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా కొన్ని కులాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని అన్నారు. రిజర్వేషన్ అమలు జరిగితే అన్ని కులాలకు సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని, విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సమాన అవకాశాలు కలుగుతాయని అన్నారు. కొందరు దురుద్దేశంతో కోర్టులకు వెళ్లి రాజకీయం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు 62 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు ముందు సాగాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఏఐటీయూసీ మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

- 18న తెలంగాణ బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 42% రిజర్వేషన్ పేరుతో మోసగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫార్ములా కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ ఇలా ప్రతి విషయంలోనూ ప్రజలను తప్పుదారి పట్టించిన ఈ ప్రభుత్వం, ఇప్పుడు బీసీల హక్కులపై కూడా ఆటలాడుతోందని ఆరోపించారు. బీసీలకు జరిగిన అన్యాయానికి నిరసనగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన 18వ తేదీ తెలంగాణ బంద్‌కు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సిపిఐలో చేరిక

- సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



చర్చ,భద్రాద్రి కొత్తగూడెం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ఢీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో డేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిస్పెన్సరీ లో గైనకాలజిస్ట్ ను నియమించాలి: ఐఎన్టియుసి



చర్చ, సత్తుపల్లి:స్థానిక సింగరేణి డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధుణీకరించి గైనకాలజిస్ట్ డాక్టర్‌ని నియమించాలని ఐఎన్‌టీయూసి బ్రాంచి సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లిలో సింగరేణి సంస్థ, అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారన్నారు. సత్తుపల్లిలో ఉన్న సింగరేణి డిస్పెన్సరీ నందు గైనకాలజిస్టు లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలలో ఎవరైనా డెలివరీకి వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీలు కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిలో చేసినప్పటికీ, గర్భిణిగా ఉన్న సమయంలో తరచూ గైనకాలజిస్టు సలహా ప్రకారం నడుచుకోవలసి ఉంటుందన్నారు. ఇందుకోసం 90 కి.మీ.ల దూరంలో ఉన్న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరచూ వెళ్లడానికి గర్భిణీ స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని ఆవేదన చెందారు. కార్మికుల కుటుంబాలలో ఉన్న 10 సంవత్సరాలలోపు పిల్లలకు అత్యవసర చికిత్సకు స్థానిక డిస్పెన్సరీలో పిల్లల డాక్టరు, ఐసియు లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు అనేక సందర్భాలలో ఆందోళనకు గురవతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఫిట్ సెక్రట్రీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, నాయకులు రషీద్, రఫీ, దావుద్, సదానందం, పొట్టి కిరణ్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, రాజేందర్, సదా నం దం, మురళి, హాఫీజ్, కట్ట కృష్ణ, రవి కాంత్, రామంచి రాజ య్య, కే.రవి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుడిసెలో ఉదయించిన సాహితీ కిరణం ఆవుల పోతురాజు

- పోతురాజు కథలను పుస్తకంగా ప్రచురించిన గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్





చర్చ, సత్తుపల్లి:ప్రతిభ ఎవరి సొంతం కాదు.పట్టుదలతో కృషిచేసి గుడిసె నుండి గూగుల్ వరకు ఎదిగిన వారుఎందరోఉన్నారు.గుడిసెలలో నివసిస్తున్నా తన ప్రతిభతో పద్యాలు గేళ్ళకే బాల రచయితగా ఎదిగిన ఆవుల పోతురాజు బాలసాహిత్యకారునిగా మారి ఇరవై కథలు రాసాడు.ఆ కథలను పుస్తకంగా ప్రచురిస్తున్న గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ,మధుసూదనరాజు,పోతురాజు నేపథ్యాన్ని,ప్రచురిస్తున్న పుస్తక వివరాలను బుధవారంవిలేకరులకు తెలియచేసారు.

పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన ఆవుల యాకయ్య,తిరుపతమ్మ దంపతులకు మారేషు,అంకిత,పోతురాజు ముగ్గురు సంతానం. సంచార జాతులకు చెందిన గంగిరెద్ల సామాజిక వర్గానికి చెందిన యాకయ్య కుటుంబం జీవనభృతి కోసం పదేళ్ళ క్రితం సత్తుపల్లి చేరుకుని గుడిపాడు రోడ్డు చివరన ఒక గుడిసె వేసుకొని గంగిరెద్దులను ఆడిస్తూ సన్నాయి మేళం వాయిస్తూ జీవిస్తున్నారు.పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న పోతురాజు తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడే వేమన శతకం లోని వంద పద్యాలు నేర్చుకుని అవధానం చేసాడు.ఇతనిలో కథలు రాసే నైపుణ్యం ఉందని గ్రహించిన తెలుగుభాషోపాధ్యాయిని ఎం.రమాదేవి ప్రోత్సాహంతో ఇరవై కథలురాసాడు.ప్రధానోపాధ్యాయులు సోందుషేక్ పోతురాజుకు సహకరించారు. విషయంతెలుసుకున్న గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ పుస్తక ప్రచురణ బాధ్యతను స్వీకరించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ ,మధుసూదనరాజు తెలిపారు.దాతల సహకారంతో ఈ పుస్తకాన్ని ప్రచురించాతామనీ త్వరలోనే సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి చేత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరిస్తున్నట్లు వారు తెలియచేసారు.

## నేడు ఆయిల్ ఫాం నర్సరీని సందర్శించనున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే

చర్చ, అశ్వారావుపేట: మండలంలో నారంవారిగూడెంలోగల పామాయిల్ నర్సరీని శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించనున్నట్లు ఆయిల్‌ఫెడ్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా మలేషియా నుండి దిగుమతి చేసుకున్న ఆయిల్ ఫామ్ విత్తనాలను వారు నాటుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలోని పామాయిల్ రైతులు, అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న యూసుఫ్



చర్చ, మణుగూరు:భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో లీడ్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎక్సెంట్ పాఠశాల సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ బెస్ట్ టీచర్ అవార్డును రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవవర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఎక్సెంట్ విద్యా సంస్థలను ఏజెన్సీ ప్రాంతంలో స్థాపించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో చేసిన కృషికి గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. అవార్డు అందుకున్న యూసుఫ్ షరీఫ్‌ను ఎన్ఎస్ఏ ఆన్ అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ జి.సతీష్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.కొమరయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎం.అంజిరెడ్డి, సిఎండి జి.రామ్ రెడ్డి, తదితరులు అభినందించారు.

## ముగిసిన పోషణ మాసోత్సవాలు





చర్చ, సత్తుపల్లి:కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు ముచ్చవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు వేదిక నందు బుధవారం పోషణమాసం ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల పిల్లలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కొరకు, పిల్లలకు మంచి అలవాట్లు, ప్రీ స్కూలు కృత్యాలు, కార్యక్రమాలు గురించిఅవగాహన కల్పించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల్ని గుర్తించి పోషణలోపం లేకుండా ఎన్.ఆర్.సి.కి రిఫర్ చేసి వైద్యుల పర్యవేక్షణతో బాలామృతాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత,
భవాని, సంధ్య, పంచాయతీ సెక్రటరీ, టీచర్స్, ఏఎన్ఎం చిట్టెమ్మ, అంగన్వాడి టీచర్స్, ఆయాలు, ఆశా వర్కర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకై కలిసికట్టుగా పోరాడుదాం

- ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను



చర్చ, ఇల్లందు:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు 'చైతన్య' పేరుతో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా ఈ అవగాహనా ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను తెలిపారు. పట్టణంలోని గోవింద్ సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు చైతన్యం (డ్రగ్స్ పై యుద్ధం) ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడటం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఇలాంటి మహమ్మారిని సమాజం నుండి ప్రారదోలటానికి కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



చర్చ, సత్తుపల్లి:స్థానిక శ్రీ చైతన్య గురుకులం పాఠశాలకు చెందిన 37 మంది విద్యార్థులు నేషనల్ లెవెల్ టాలెంట్ ఎగ్జామ్‌లో వివిధ విభాగాల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025%–%26 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 8 తరగతులు చదువుతున్న మొత్తం 83 మంది విద్యార్థులలో 37మంది ప్రతిభ కనపర్చారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు యాజమాన్యం సర్టిఫికేట్లు, మెడల్స్‌ను బహూకరించి అభినందనలు తెలిపారు. అలాగే లెవల్%–%2లో కూడా మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, హై స్కూల్ డీన్, సిఇన్‌చార్జ్, అధ్యాపక బృందం ఆకాంక్షించింది.

## 9 అడుగుల భారీ కొండ చిలువ పట్టివేత



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:చుంచుపల్లి మండలం రుద్రంపూర్ క్లబ్ ఏరియాలో నివాసం ఉంటున్న మోజేస్ ఇంట్లోకి బుధవారం రాత్రి సుమారు 9 అడుగుల పొడవైన కొండచిలువ వచ్చింది. దానిని చూసేందుకు పెద్ద ఎత్తున జనం చేరుకోగా, కొండచిలువను పట్టుకునేందుకు ప్రాణధార ట్రస్ట్‌కు స్థానకులు సమాచారం ఇచ్చార. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కొత్తగూడెం స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ వెంటనే ట్రస్ట్ సభ్యుడు నారదాసు శ్రీకాంత్‌తో కలిసి రుద్రంపూర్ చేరుకుని కొండచిలువ (ఇండియన్ రాక్ పైథాన్)ను బంధించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులతో కలిసి అదే రాత్రి అడవిలో దానిని వదిలిపెట్టారు. ఈ స్నేక్ రెస్క్యూ ఆపరేషన్‌లో సంతోష్ తో పాటు శ్రీకాంత్, మదర్ థెరిసా సేవా సంస్థ అధ్యక్షుడు గుడెల్లి యాకయ్య, బండ శంకర్, మురళి, శ్రీనివాస్, ఎండి. సలీం, తరుణ్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్‌బీవో, డీఆర్ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఏఐసిసి పరిశీలకులు మహేంద్రన్





**చర్చ, వైరా:** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐసీసీ సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నికపై పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మహేంద్రన్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు జిల్లా కమిటీ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశాలలో పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులను జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయనున్నట్లు చెపాప్రు. ఎంపిక విధానాన్ని నిర్ణయించేందుకు గ్రామస్థాయి నుంచి అభ్యర్థిని బలపరచడం జరుగుతుందని, పార్టీ కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. దుర్గాప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జి రవళిరెడ్డి, నాయకులు నూతి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, బాలాజీ నాయక్, మండల నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతా రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు, మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే కిచెన్ గార్డెన్ ద్వారా భోజనశాలకు తాజా కూరగాయలు అందుతాయన్నారు. పాఠశాల పరిసరాల భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా, పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేసి విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డిఎస్ఏ) తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా ర్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యం అందించాలి



- టీయూడబ్ల్యూజే(ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16(చర్చ):** వర్కింగ్ జర్నలిస్టు లకు ఆరోగ్య భద్రత కోసం కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూనియన్ సర్వ సభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నికలు గురువారం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులు ఐకమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించు కుందామన్నారు. జర్నలిస్టుల పక్షపతిగా పనిచేస్తున్న సంఘం మనదేనని తెలిపారు. ఈ సంఘం సభ్యులుగా ఉన్నందుకు గర్వపడాలని తెలిపారు. జర్నలిస్టుల కు తను ఎప్పుడు అండగా ఉంటా నన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శేఖర్, వెంకట్, సిరిగిరి శ్రీనివాస్, నాగేంద్ర చారి, సీనియర్ జర్నలిస్టులు రామారావు, అనిల్, గౌస్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

అధ్యక్షులుగా గోలిపల్లి దయాకర్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు





సీతారామ రావు, కల్కి మూర్తి, శ్రీధర్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా బేరోజు రణ దేవ్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రవీణ్, డా.



ఎల్లంపల్లి నర్సింహులు, అన్వర్, కోశాధికారిగా శివశర్మ, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, సంతోష్, ఎండి లియాకత్ అలీ, గ్రంధాలు, నవీన్ రాజు, సంతోష్, సలహాదారులుగా శేఖర్ గుంటూరు, గౌస్ మొయినుద్దీన్, నాగేంద్ర చారీ, కె. వెంకట్, లాలయ్య, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనిల్ లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అవినీతి అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అవినీతికి గురైన ప్రజల డబ్బును రికవరీ చేయాలి : సీపీఎం
- సిపిఎం ఆధ్వర్యంలో వైరా మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన





**చర్చ, వరా:** వైరా మున్సిపాలిటీలో లక్షల రూపాయలు ప్రజా సొమ్ము అవినీతి జరిగిందని, అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, అవినీతికి గురైన ప్రజల డబ్బును అంతా రికవరీ చేయాలని సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడిన 7 సంవత్సరాల కాలంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. ఉన్నతస్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో కొంతమంది అధికారులు, ఉద్యోగులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన రూ.54 లక్షల అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేపట్టి, సంబంధించిన అధికారులు, ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా విచారణ చేస్తే అవినీతిని అరికట్టలేరన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గతం నుంచి అనేకసార్లు మున్సిపాలిటీ అవినీతి, అక్రమాలపై ఆందోళనలు, పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున అవినీతిపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ గురులింగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రరావు, కంసాని మల్లికాంబ, ఓర్సు సీతారాములు, సీనియర్ సభ్యులు షేక్ జమాల్ సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు

- వివరాలు వెల్లడించిన పోలీసులు



**చర్చ, అశ్వాపురం:** నకిలీ వే బిల్లులతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈనెల 8వ తేదీన జగ్గారం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా ఇసుక లోడుతో వెళ్తున్న లారీని తనిఖీ చేయగా దాని డ్రైవర్ నాతి రాములు వే బిల్లును చూపించాడని, దానిపై అనుమానం వచ్చి విచారణ చేపట్టగా అది నకిలీ వే బిల్ అని, దానిని హైదరాబాద్‌కు చెందిన లారీ యజమాని కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపించినట్లు తెలిపాడన్నారు. రామానుజవరం ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా ఇసుక లోడ్ చేసినట్లు చెప్పగా లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వివరించారు. రామానుజవరం ఇసుక ర్యాంపును తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసికి సంబంధించిన ఉద్యోగులు దగ్గు నిఖిల్ దీప్, నాగేల్లి మధు, బుల్లెద్దు అనిల్ అనువారు డిడి లేకుండా ఇసుకను లారీలో లోడ్ చేశారని, జెసిబి డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేసేవాడని, ర్యాంపులో సూపర్‌వైజర్‌గా సతీష్ రెడ్డి పనిచేసేవాడన్నారు. కర్నాటి శివశంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని అతని ఇంటి వద్దకు వెళ్లగా నేరం ఒప్పుకొని వే బిల్లులు తానే తయారు చేసే వాడినని చెప్పడంతో అతడితోపాటు ల్యాప్‌టాప్, ప్రింటర్, స్టాంపును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వే బిల్లు తయారు చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకకు చెందిన కిరణ్ సాయం చేసేవాడని చెప్పాడన్నారు. ఇప్పటికే కిరణ్ పై 2023లో నకిలీ వే బిల్లుల తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదై జైలుకు కూడా వెళ్లినట్లు పోలీసులు చెప్పారు. శివశంకర్, కిరణ్ కలిసి పలు రీచ్‌లకు సంబంధించిన నకిలీ వే బిల్లులు తయారు చేసి పలుమార్లు ఇసుక అక్రమ రవాణా చేసినట్లు వివరించారు. నిందితులు కర్నాటి శివ శంకర్, నాతి రాములు, ఇరగదిల్ల ఉపేందర్, దగ్గు నిఖిల్ దీప్, నాగేల్లి మధు, బోల్లేదు అనిల్‌లను అరెస్టు చేయగా, కిరణ్, సతీష్ రెడ్డి, సుర్వే శ్రీకాంత్ పరారీలో ఉన్నారన్నారు. ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేసినా, చేయాలని చూసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.

## వికె ఓపెన్ కాస్ట్‌ను ప్రైవేటీకరిస్తే ఉద్యమాలు తప్పవు

- కార్మిక హక్కులకు బంగం కలిగించే చర్యలు మానుకోవాలి
- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని
- ఏఐటీయూసీలో చేరిన పలువురు కార్మికులు



**చర్చ, సింగరేణి:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో నూతనంగా ప్రారంభం కానున్న వికె ఓపెన్ కాస్ట్ ఉపరితల గని బొగ్గు వెలికితీత పనులను కాంట్రాక్టుకు అప్పగిస్తే ఉద్యమాలు తప్పవని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వికె కోల్ మైన్ (వికెఓసి), పివికె 5బి మైన్స్లో జరిగిన పిట్ మీటింగులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రైవేటీకరణ అంటే మక్కువ అని, ప్రజలకు చెందాల్సిన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని కార్మికవర్గం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులకు బంగం కలిగించే చేచర్యలను ఏలికలు మానుకోవాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో గుర్తింపు సంఘం లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై యాజమాన్యం స్పందించి తక్షణం పరిష్కరించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. మైన్స్ విసిట్ సందర్భంగా యువ కార్మికులు వాంకుడోత్ హీరాలాల్, దేవర సురేష్, ఇస్లావత్ అశోక్, బాలకష్ణ, అనిల్, రవి, రాములు, లెనిన్, సురేందర్ నాథ్ రెడ్డి తదితరులు కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు, వీరికి కూనంనేని ఎర్ర కండువాకప్పి యూనియన్లోని ఆహ్వానించారు.



**■ జిఏం కార్యాలయాన్ని సందర్శించిన కూనంనేని**

కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు గురువారం సందర్శించారు. జనరల్ మేనేజర్ శాలేంరాజు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మికుల సమస్యలు, కార్మికవాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, రమణమూర్తి, గట్టయ్య, సుధాకర్, ప్రసాద్, హుమాయూన్, ఎస్ నాగేశ్వర్ర్రవు, భూక్యా రమేష్, బండారు మల్లయ్య, రాంచందర్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి తదితరులు ఉన్నారు.

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ కు మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని క్యాబినేట్ నిర్ణయం
- ముఖ్యమంత్రి 'రేవంత్'కు మంత్రి 'తుమ్మల'ధన్యవాదాలు
- శాస్త్ర,విద్యా రంగాలకు తెలంగాణ ప్రభుత్వ బహుమానం

తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం

- ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ" తెలంగాణ విద్యా చరిత్రలో ఒక మైలురాయి. రాష్ట్ర ప్రభుత్వం చూపిన దూరదృష్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది. ఈ నిర్ణయం వెలువడగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**■ మైనింగ్ కళాశాల నుండి విశ్వవిద్యాలయం**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా 300 ఎకరాలలో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంది. అయితే ఇప్పటికే కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్‌గ్రేడ్ చేస్తూ "ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ"గా కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేసింది. ఇప్పుడు విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం విద్యా వ్యవస్థలో తన దృష్టికోణాన్ని మరింత స్పష్టంగా ప్రభుత్వం తెలియజేసినట్టయింది. సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ ఉన్న స్థావరంలోనే 300 ఎకరాల విస్తీర్ణంలో "మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ" రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక ల్యాబ్‌లు, అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనా సౌకర్యాలతో ఈ విశ్వవిద్యాలయం దేశంలోనే ఒక ప్రత్యేక మోడల్‌గా నిలవనుంది. ఇక్కడి నుండి వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యా, శాస్త్ర పరిశోధనల్లో ముందంజ వేయనున్నారు. భూవిజ్ఞానం, ఖనిజ వనరుల వినియోగం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లో పరిశోధనలు కొనసాగనున్నాయి.

**■ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి**

ఎర్త్ సైన్సెస్ కళాశాలను డా. మన్మోహన్ సింగ్ గారి పేరు మీద ఏర్పాటు చేయడంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలోనూ, మన్మోహన్ సింగ్ పేరు ఖరారు చేయడంలోనూ ఆయన విశేష కృషి చేశారు. తమ జిల్లాకు విశ్వవిద్యాలయం దక్కడం ద్వారా తాను కలగన్న స్వప్నం సాకారమైందని తుమ్మల పేర్కొన్నారు. "రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ విద్యా రంగానికి కొత్త దిశను చూపుతుంది" అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు మంచి విద్యావకాశాలు లభించే అవకాశాలు ఏర్పాడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**■ భవిష్యత్తు తరాల కోసం శాస్త్రీయ కేంద్రం...**

?

ఈ విశ్వవిద్యాలయంలో జియోకెమిస్ట్రీ, జియోఫిజిక్స్, ప్లానెటరీ జియాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పర్యావరణ భూగర్భశాస్త్రం వంటి కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. భూగర్భ వనరుల పరిశోధనకు, దేశ సుస్థిర అభివద్ధికి ఇది ప్రధాన కేంద్రమవుతుందని నిపుణులు భావిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహజ వనరులు, బొగ్గు మరియు ఖనిజాలతో సమద్ధిగా ఉంది. ఇది దక్షిణ భారతదేశానికి "ఖనిజ నిధి"గా పరిగణించబడుతోంది. ఈ ప్రాంతంలో నేషనల్ హైవేకు సమీపంగా 300 ఎకరాల విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటవుతోంది. సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డు, హెవీ వాటర్ ప్లాంట్, నావా లిమిటెడ్, ఫెరో ఎల్లాయ్ పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. అదేవిధంగా, 20 కిలోమీటర్ల దూరంలో ప్రతిపాదిత విమానాశ్రయం కూడా రానుంది. గోదావరి నది సమీపంలో ఉండడం వలన నీటి సమస్యలు ఉండవు.




**■ ఉపాధి అవకాశాల పునరుజ్జీవనం**

విశ్వవిద్యాలయం ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి పరిశోధన, పరిశ్రమల రంగాల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుంది. మాజీ ప్రధాని గౌరవార్థం ఈ పేరు పెట్టడం రాష్ట్రానికి గౌరవకారణం. భద్రాద్రి కొత్తగూడెం పేరు ఇకపై జాతీయ స్థాయిలో మారుమ్రోగనుంది. తెలంగాణ క్యాబినెట్ నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆనందోత్సాహం వెల్లివిరిసింది. ప్రజలు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు రావడం పట్ల గర్వంగా భావిస్తున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాసంస్థలు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం వెలిబుచ్చుతున్నారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
అక్టోబర్ 17, 2025



## వైన్‌షాప్ టెండర్లకై లంబాడీలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దు: తుడుందెబ్బ



చర్చ, అశ్వారావుపేట:లంబాడీలకు వైన్స్ షాప్ టెండర్ల కొరకు ధృవీకరణ పత్రాలు జారీ చేయొద్దని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘ నాయకులు మాట్లాడుతూ తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 1976 సంవత్సరం తర్వాత ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు పద్ధతిలో లంబాడీలను ఎస్టీ జాబితాలోకి చేర్చడం జరిగిందని ఆరోపించారు. వారికి 149 జీవో ద్వారా చదువు కోసం మాత్రమే అవకాశం కల్పించారన్నారు. ఏజెన్సీలో ధ్రువీకరణ పత్రం 1952 జాబితాలో ఉన్నవారికి మాత్రమే ఇవ్వాలని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ తప్పుడు మార్గంలో కొన్నిచోట్ల ఏజెన్సీ పత్రాలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు.
ఈ విషయాన్ని తీవ్రంగా ఖండి స్తున్నమని, ఇలాంటి పత్రాలు ఇవ్వడాన్నీ నిలిపివేయాలని నాయకులు కోరారు. ఈ కార్య్ర కమంలో తుడుందెబ్బ నాయకులు తంబళ్ల రవి, పాయం దుర్గారావు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా వేసిన గుడిసెలను వెంటనే తొలగించాలి: తాహసిల్దార్



చర్చ, అశ్వారావుపేట: ఎ ట్ట ణ ం ల ో ని కెమిలాయిడ్స్ కర్మాగారానికి సంబంధించిన విశ్రాంతి భావనానికి సమీపంలో ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా వేసుకున్న గుడిసెలను స్వచ్ఛందంగా తొలగించాలని తహశీల్దార్ రామకృష్ణ సూచించారు. బుధవారం గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా రెండున్నర ఎకరాల ప్రభుత్వ స్థలంలో అనధికారకంగా కొంతమంది స్థానికులు అక్రమంగా వేసుకున్న సుమారు 150 గుడిసెలను తక్షణమే తొలగించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఎప్పుడైనా వాటిని తొలగించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దయ్య మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే తాటి



చర్చ, అశ్వారావుపేట:ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్రాంతి సోదరుడు పోతుగంటి సిద్దయ్య మృతిచెందగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బుధవారం తిమ్మంపేటలో సిద్దయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్త పరచి ఓదార్చారు. సిద్దయ్య కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, కొయ్యల అచ్యుత్ రావు, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, పోతుగంటి లక్ష్మణ్, ఊకే రవి, సుబ్రహ్మణ్యం, శీను, నరటి రమేష్, మడకం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్డెన్ సర్చ్‌లో పాల్గొన్న డీఎస్పీ రవీందర్ రెడ్డి

- సరైన పత్రాలు లేని పలు వాహనాలు స్వాధీనం







చర్చ, మణుగూరు:పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలో పోలీసులు బుధవారం కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. కార్డెన్‌సర్చ్‌లో డిఎస్పి రవీందర్ రెడ్డి, అశ్వాపురం సిఐ రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్‌లు పాల్గొన్నారు. పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి 58 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. బెల్టు షాపులు నడిపే నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్‌పై పోలీసులు యుద్ధం చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల జిల్లా పోలీసులు భారీ స్థాయిలో గంజాయిని పట్టుకోవడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రాల్లో గంజాయి లభించడంతో మన ప్రాంతాలపై ప్రభావం పడుతుందన్నారు. యువత, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తమ జీవితాన్ని కాపాడుకోవాలని డిఎస్పి సూచించారు. అనుమానస్పదమైన వ్యక్తులు సంచరించినా, గంజాయి పట్ల అనుమానాలు ఉన్న పోలీస్ కి సమాచారం అందించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం వైపు అడుగులు వేయాలి

- సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో జాన్సన్ అబ్రహం



చర్చ, అశ్వారావుపేట:నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహం పేర్కొన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా



దమ్మపేట మండలం పట్వారిగూడెం చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని మరింత పునరుద్ధరించడం కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలనే లక్ష్యంగా దేశవ్యాప్తంగా సంఘటన్ సృజన్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు అబ్రహం తెలిపారు. ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీని చురుకైన నాయకులతో బలోపేతం చేస్తూ, పార్టీకి కట్టుబడి పనిచేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కొత్త కమిటీలు ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ప్రజల దరికి చేరేలా చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమం కేవలం సంస్థాగత మార్పు కాదని, ప్రజల సమస్యల పట్ల స్పందించే కాంగ్రెస్ ఉద్యమానికి కొత్త ఊపిరి పోసే ప్రయత్నమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకి సమయానుకూలంగా గుర్తింపు వస్తుందని, ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి: సీఐ





చర్చ, అశ్వారావుపేట: దీపావళి పండుగ సందర్భంగా అశ్వారావుపేట, దమ్మపేట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో తాత్కాలిక బాణాసంచా దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందాలని అశ్వారావుపేట సిఐ నాగరాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ అనుమతులకు సంబంధించి ఇతర వివరాలు, మార్గదర్శకాల కోసం పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసినా, అనుమతి పొందిన ప్రదేశంలో కాకుండా ఇతర ప్రదేశాల్లో వ్యాపారం చేస్తూ పట్టుబడితే వారిపై ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఖాళీ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల దుకాణాలు నెలకొల్పాలని, ఆ ప్రదేశానికి సంబంధించి తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందాలని పేర్కొన్నారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,ఇ ప్రతి దుకాణం ఎదురుగా ఇసుక, నీరు, ఫైర్ సేఫ్టీ సిలిండర్ లను ఏర్పాటు చెయ్యాలని సూచించారు. తాగు జాగ్రత్తలు తీసుకోకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని సీఐ నాగరాజు దుకాణదారులకు సుచనలు చేశారు. ఈ సమావేశంలో ఎస్.ఐ శ్రీరామ్మూర్తి, పలువురు బాణాసంచా దుకాణధారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సీఐ



చర్చ, అశ్వారావుపేట: అశ్వారావుపేటలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమవంతు భాధ్యతను నిర్వర్తించాలని అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. బుధవారం అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్ వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నెలరోజులపాటు పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్ధాల నిర్మూలన కోసం అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో గంజాయి హాట్ స్పాట్‌లో నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా మత్తు పదార్ధాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామ్మూర్తి, అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పనులు

- వృథాగా పోతున్న నీరు రోడ్లన్నీ జలమయం







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో మిషన్ భగీరథ పైపులైన్ల పనులు అస్తవ్యస్తంగా సాగుతూ ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నీరంతా రోడ్లపై వృథాగా పారుతున్నాయి. ఫలితంగా రోడ్లు ధ్వంసమవుతున్నాయి. నీరు వృథా కావడం, వాహనదారులు ప్రమాదాల బారిన పడడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. తాజాగా గణేష్ దేవాలయం ఎదురుగా వేసిన పైపులైను కేవలం 24 గంటల్లోనే పగిలిపోయి నీరు మొత్తం డ్రైనేజీలో కలిసిపోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మాజీ కౌన్సిలర్ మోరే రూప మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు పూర్తిచేయకుండానే నీటిని వదులుతున్నారని, ఫలితంగా లీకేజీలు ఏర్పడి, కొన్ని చోట్ల పైపులు పగిలిపోయి నీరంతా రోడ్లపై పారుతుందని, రోడ్లు బురదమయమై స్కూల్ పిల్లలు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పారు. ఇటీవల కాలంలో వేసిన సీసీ రోడ్లను మళ్లీ పగలగొట్టడం వల్ల ప్రజాధనం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై అవసరమైతే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. తవ్విన గుంతల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతో రాత్రి సమయాల్లో వాహనాలు దిగబడిపోతున్నాయని, పశువులు కూడా పడి చనిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఇళ్లలో చెత్త సేకరణపై నిర్లక్ష్యం

- వైన్‌షాపుల వద్ద మాత్రం ప్రతిరోజూ..
- సూపర్వైజర్, సిబ్బందిపై స్థానికుల ఆగ్రహం











చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:వైన్ షాపులు, బెల్ట్ షాపుల వద్ద ప్రతిరోజూ చెత్త సేకరణ జరుగుతున్నా... ప్రజలు నివసించే వీధుల్లో మాత్రం చెత్త పేరుకుపోతూ దుర్వాసనతో విసిగిస్తోంది. రెండు రోజులు చెత్త సేకరించకపోతేనే ఆ చెత్త నుంచి వచ్చే దుర్వాసన భరించలేనంతగా మారుతోందని కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంత ప్రజలు వాపోతున్నారు. తమ ఫిర్యాదుతో అక్టోబర్ 10న చెత్త వాహనం ఒక్కసారి మాత్రమే వచ్చిపోయిందని, ఆ తర్వాత వారం రోజులపాటు ఎవరూ రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి ఫోటోలు, వీడియోలతోసహా సమస్యను తీసుకెళ్లినట్లు చెప్తున్నారు. చివరికి ఏడు రోజుల తర్వాత బుధవారం వచ్చిన సిబ్బందిని స్థానికులు నిలదీశారు. వైన్ షాపుల వద్ద చెత్త తీసుకెళ్తున్నారు కాని.. మన ఇళ్ల వద్ద ఎందుకు రారు? అని ప్రశ్నించారు. దానికి సిబ్బంది "వాహనం రిపేరులో ఉంది" అని సమాధానం ఇవ్వడంతో ప్రజలు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకవర్గం లేకపోవడంతో చెత్త సేకరించే సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఉదయాన్నే వచ్చి సేకరించే పద్ధతి మళ్లీ ప్రారంభించాలని, పండుగ వేళల్లో ఇలా చెత్త పేరుకుపోవడం వలన తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చెత్త వాహనం సమయపాలన ఎక్కడ

ఒకప్పుడు ఉదయం వేళల్లో లేదా రోజు విడిచి రోజు చెత్త సేకరణ జరిగేది. కానీ ఇప్పుడు సిబ్బంది ఎప్పుడు వస్తారో... ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదు. మధ్యాహ్నం వేళల్లో వస్తే ఇళ్లలో ఎవరూ ఉండరని ప్రజలు చెబుతున్నారు. గతంలో ప్రతిరోజు ఇంటికి వచ్చి చెత్తను సేకరించి, పుస్తకంలో సంతకం తీసుకునేవారని, మళ్లీ ఆ పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయమే చెత్త సేకరణ చేస్తే ఆ వీధులు పరిశుభ్రంగా కన్పిస్తాయని, లేదంటే చెత్త మొత్తం గాలికి కొట్టుకుని వచ్చి ఇళ్లలోకి చేరుతుందని అంటున్నారు.
ఇకనైనా కార్పొ రేషన్ అధికారులు చెత్త సేకరణ సిబ్బందిపై పర్యవేక్షణ చేపట్టి ప్రతిరోజు చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక
శుక్రవారం, అక్టోబర్ 17, 2025



# ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ



**అమరావతి:** కర్నూలు విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్‌ను చూపించి పరిచయం చేస్తూ.. సీఎం చంద్రబాబు నవ్వారు. మంత్రి లోకేశ్‌ను చూసిన మోదీ ఆశ్చర్యంగా ఉందన్నారు. లోకేశ్ చాలా బరువు తగ్గి పోయావు అంటూ.. మోదీ చమత్కారంగా మాట్లాడారు. త్వరలో మీ నాన్నలా తయారవుతావ్ అన్న మాట అని, లోకేశ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానిస్తూ.. నవ్వారు. ప్రధాని కామెంట్స్‌కు చంద్రబాబు, లోకేశ్ చిరునవ్వులు చిందించారు. అనంతరం లోకేశ్‌ను గుడ్ అంటూ.. భుజం తడుతూ ప్రధాని మోదీ ముందుకు సాగారు.కర్నూల్‌లోని ఓర్వకల్లు విమానాశ్రయానికి ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు స్వాగతం పలికారు. ఆ సమయంలో ఈ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది.ఏపీ పర్యటనలో ఉన్న ప్రధాని ప్రస్తుతం.. శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని మోదీ దర్శించుకోనున్నారు. సుమారు 50 నిమిషాల పాటు భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో గడపనున్నారు. తర్వాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. సుమారు 40 నిమిషాల పాటు శివాజీ స్ఫూర్తి కేంద్రం ద్యాన మందిరంలో మోదీ గడుపుతారు. అనంతరం 1.30 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి కర్నూలు బహిరంగ సభకి బయలుదేరి వెళ్తారు.

# ప్రధాని మోదీ పర్యటన వైసీపీ ఫేక్ ప్రచారం



**కర్నూలు, అక్టోబరు16:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ (గురువారం) కర్నూలు జిల్లా లో పర్యటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పర్యటనను సైతం వైసీపీ నేతలు ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంపై కేంద్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఆరా తీసింది. ప్రధానికి ఆహ్వానం పలికిన సందర్భాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు వైసీపీ నేతలు.ఎలాంటి వినతి పత్రం ఇవ్వకుండానే మెడికల్ కాలేజీలు, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని వినతి పత్రం ఇచ్చినట్లు, ప్రధానిని కోరినట్లు అసత్య ప్రచారానికి దిగారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏనాడూ ప్రధాని మోదీ పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని ఆహ్వానించలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం వైసీపీ ప్రజా ప్రతినిధులకు సైతం ఆహ్వానం పలికింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పార్టీలకి అతీతంగా ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులని గౌరవించింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన గౌరవాన్ని కూడా నిలబెట్టుకోలేదు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ప్రధాని కార్యక్రమాన్ని సైతం తమ ఫేక్ ప్రచారానికి వాడుకున్నారు వైసీపీ ప్రజా ప్రతినిధులు.

# భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం



**విజయవాడ, అక్టోబరు16):** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లే శ్వరస్వామి వార్ల దేవస్థానం2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ (గురువారం) ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు.ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు.నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

# అమరావతిలో నిరుద్యోగులకు ఉపాధి




**అమరావతి:** నగరాన్ని 'గ్రీన్ రాజధాని'గా అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. పూర్తి స్థాయి పునరుత్పాదక శక్తితో నడిచే ప్రపంచంలోని మొట్టమొదటి రాజధాని ఇదేనని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రీన్ విజన్‌లో భాగంగా పునరుత్పాదక ఇంధనాల వాడకంతో పాటు.. రోడ్లు, ఉద్యానవనాలు, బఫర్ జోన్‌ల వెంట విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టనున్నట్లు మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచారు. గ్రీన్ స్పేస్‌లు, స్థిరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక లు రూపొందించారు. ప్రస్తుతం ఆ ప్లాన్ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతికి హరిత హారం వేయడం కోసం.. మొక్కలు పెంచేందుకు వీలుగా ఉద్ధండరాయునిపాలెంలో సీఆర్డీఏ సెంట్రల్ నర్సరీ నిర్మిస్తున్నారు. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ శిక్షణ కేంద్రంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.నగరంలో పచ్చదనం పెంచడం కోసం.ఉద్ధండరా యునిపాలెంలో రూ.75 లక్షలతో సీఆర్డీఏ ఉద్యాన నర్సరీని ఏర్పాటు చేస్తోంది. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కోసం 25 ఎకరాలు కేటాయించారు. కరకట్ట దిగువన ఈ ప్రదేశం ఉంది. ఇందులో 5 ఎకరాల స్థలాన్ని.. రాజధాని ప్రాంత నిరుద్యోగులు, రైతు కూలీలకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించారు. మిగతా 20 ఎకరాల్లో రాజధాని ప్రాంత వాతావరణం, నేలలకు తగిన మొక్కలను పెంచనున్నారు. నగరంలో పచ్చదనం పెంపునకు ఈ నర్సరీ మొక్కలను ఉపయోగించనున్నారు. రహదారుల పక్కన, డివైడర్ల మధ్యలో, ఉద్యానాలు, ఎల్పీఎస్ లేఔట్లలో ఈ నర్సరీ మొక్కలనే వాడనున్నారు.

# విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు




**అమరావతి, అక్టోబర్ 16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ఖారారు అయింది. నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు బ్రిటన్ రాజధాని లండన్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా లండన్‌లోని పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను వారికి ఆయన సోదాహారణగా వివరించనున్నారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నం వేదికగా భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని ఆ పారిశ్రామిక వేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు.సీఎం చంద్రబాబు, సీనియర్ ఐఏఎస్ అధికారి కార్తికేయ మిశ్రాతోపాటు పలువురు అధికారుల బృందం లండన్ బయలుదేరి వెళ్లనుంది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు.అక్టోబర్ 22 నుంచి.

మరోవైపు అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో పర్యటించనున్నారు. విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో ఆయన పర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్‌తోపాటు రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో పెట్టుబడుదారులను ఆయన ఆహ్వానం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలతోపాటు వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు.ఇప్పటికే పలు విదేశీ పర్యటనలు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతి తోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్కార్ కీలకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సీఎం చంద్రబాబు విదేశాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే సింగపూర్, దావోస్‌లో సైతం ఆయన నగరంలో.విశాఖపట్నం వేదికగా నవంబర్‌లో రెండు రోజుల పాటు భాగస్వామ్య సదస్సు జరగనుంది. భారీ ఎత్తున నిర్వహించే ఈ సదస్సుకు వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. మరోవైపు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణపాటు పలువురు ఉన్నతాధికారులు సైతం దక్షిణ కొరియాలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాధికారులతోపాటు పారిశ్రామికవేత్తలతో ఈ బృందం వరుస భేటీలు నిర్వహించింది. ఆ దేశ ప్రతినిధి బృందాన్ని సైతం ఈ సదస్సుకు మంత్రి నారాయణ ఆహ్వానించిన విషయం విదితమే.

# ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు

ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నారు. ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు పీఎంకు వివరించారు. ఈ ముగ్గురు నేతలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉండగా.. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు.ద్వాదశ



జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు.ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఆలయంలో పూజల అనంతరం ప్రధాని మోదీ శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 1677లో శ్రీశైలాన్ని సందర్శించిన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ స్మారక సముదాయాన్ని ఆయన పరిశీలించారు.ఈ ధ్యాన మందిరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ధ్యానముద్రలో ఉన్న విగ్రహంతో పాటు నాలుగు దిక్కులలో ప్రతాప్‌గఢ్, రాజ్‌గఢ్, రాయ్‌గఢ్, శివనేరి వంటి ముఖ్యమైన కోటల నమూనాలు ఉన్నాయి. ప్రధాని మోదీ అక్కడ ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి నమస్కరించి, దర్బార్ గోడలపై ఉన్న ఆయన జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా వీక్షించారు.

# మన నమో అంటే విక్టరీ ఏది చేపట్టినా విజయమే



**కర్నూలు, అక్టోబర్ 16:** భారత్‌ను తిరుగులేని శక్తిగా ప్రధాని మోదీ మారుస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తుకున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రాంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు.పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు.కాగా..జిల్లాలో ప్రధాన ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి శివుడి జ్ఞాపికను బహుకరించారు సీఎం. ఆపై మోదీని సీఎం, డిప్యూటీ సీఎం శాలువతో సత్కరించారు. అలాగే ప్రధానికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ఆంజనేయస్వామి జ్ఞాపిక అందజేశారు. మరి కాసేపట్లో రూ.13,430 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే రూ.2,279 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు.

# మిథున్ రెడ్డి యూఎస్ టూర్ అనుమతిపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు



**అమరావతి, అక్టోబర్ 16:** మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోస్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు.ఐక్యరాజ్య సమితికి వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చోటు దక్కింది. బీజేపీ ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఈ ప్రతినిధి బృందం అక్టోబర్ 27 నుంచి జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కు హాజరుకానుంది. ఈ నేపథ్యంలో తనకు పాస్ట్ పోర్టు అందజేయాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ సమావేశాలు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ ఈ పార్లమెంటరీ బృందం అక్టోబర్27 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అందుకోసం ముందుగానే ఈ బృందం అమెరికా వెళ్తోంది.2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో వైఎస్ జగన్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను పక్కన పెట్టి కొత్త మద్యం బ్రాండ్లను మార్కెట్లో విడుదల చేశారు. ఇక ఈ మద్యం లావాదేవీలు ఎక్కడ ఆన్ లైన్‌లో జరగ లేదు. అదీకాక ఈ మద్యం బ్రాండ్లు తాగి వందలాది మంది మరణిం చారు. వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఈ మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రూ. 3, 500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు సిట్ నిర్ధారించింది. ఈ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న పలువురు ప్రముఖులను సైతం సిట్ అరెస్ట్ చేసింది. ఆ జాబితాలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సైతం ఉన్నారు.

# హైటెక్ సిటీతో హైదరాబాద్ గూగుల్‌తో విశాఖ అభివృద్ధి

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- గూగుల్ సంస్థ విశాఖకు రాకపై హర్షం**



**అనంతపురం:** హైటెక్ సిటీతో నాడు హైదరాబాద్. గూగుల్‌తో నేడు విశాఖ అభివృద్ధి చెందుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతపేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు ఇదొక నిదర్శనమన్నారు. గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైటెక్ సిటీగా రూపకల్పన చేశారని గుర్తుచేశారు.ప్రస్తుతం వైజాగ్‌కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి మరోసారి తన ముందుచూపు, దార్శనికతను చాటుకున్నారన్నారు. ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రానున్న ఐదేళ్లలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడు లను పెట్టనుందన్నారు. తద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు.2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
అక్టోబర్ 17, 2025



# మైనర్లతో వీడియోలపై హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్, అక్టోబర్ 16:** సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌లు, పలు యూట్యూబ్ నిర్వాహకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. వ్యూస్ కోసం మైనర్లతో వీడియోలు తీయడంపై సీపీ ఫైర్ అయ్యారు. వైరల్ హబ్ యూట్యూబ్ ఛానల్‌లో మైనర్స్ ఇంటర్వ్యూని ఉద్దేశిస్తూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సజ్జనార్. వ్యూస్ మాయలో పడి విలువలు మర్చిపోతే ఎలా అంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించిన హైదరాబాద్ సీపీ. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి చిన్నారుల భవిష్యత్తును నాశనం చెయ్యొద్దంటూ హెచ్చరిక జారీ చేశారు. అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నలు సంధించారు. తక్షణమే వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అప్లోడ్ చేసిన వీడియోలు డిలీట్ చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి వీడియోలు చేస్తే ఫోక్సో, జువెనైల్ జస్టిస్ యాక్ట్ వంటి చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు. చిన్నారులతో సమాజానికి స్ఫూర్తినిచ్చే వీడియోలు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో చిన్న పిల్లల అసభ్య వీడియోలు ఉంటే ఫిర్యాదు చేయాలని ప్రజలకు వినతి చేశారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ గానీ, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ల ఫిర్యాదు చేయాలన్నారు. 'తల్లిదండ్రులుగా మీ బాధ్యత పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడటం అనే విషయాన్ని మరచిపోవద్దు. మీ పిల్లలను అనుచిత కంటెంట్ నుంచి దూరంగా ఉంచండి. వారికి సానుకూల వాతావరణం, సరైన విలువలు అందించండి' అంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# మంత్రుల కేబినెట్ కాదు మాఫియా డాన్ల కేబినెట్



**హైదరాబాద్, అక్టోబర్ 16:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మంత్రుల క్యాబినెట్ కాదని.. మాఫియా డాన్ల క్యాబినెట్ అంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అనుచరుడు రోహిన్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే దొంగల ముఠా బయటకు వస్తుందన్నారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నిజాలు చెప్పిందని అన్నారు. సీఎం రేవంత్ అనుచరుడు రోహిన్ రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారారని విమర్శించారు. రోహిన్ రెడ్డి ఆఫీస్‌లోనే తుపాకీ పెట్టి బెదిరించటమే ఇందుకు నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరనున్నట్లు తెలిపారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వాళ్ళను బెదిరించిన వెపన్ ఎవరిదో విచారించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని పాలిస్తుంది మీనాక్షి నటరాజనా? రేవంత్ రెడ్డినా? అని ప్రశ్నించారు. కమీషన్ పంపకాల్లో తేడా రావటం వల్లనే.. మంత్రుల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఇంటికి వెళ్ళి నిందితుడిని పట్టుకురాలేని పరిస్థితి వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అయిందంటూ కామెంట్స్ చేశారు. మంత్రుల స్థానంలో మాఫియా డాన్లు కూర్చున్నారంటూ విమర్శలు గుప్పించారు. తనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చంపే ప్రయత్నం చేస్తున్నారని ఆర్మీ జవాన్ చెప్పినా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. స్థానిక ఏసీపీ తిరుపతి రెడ్డి ఫిర్యాదు తీసుకోవటం లేదని ఆర్మీ జవాన్ స్వయంగా చెప్తున్నారన్నారు. అవినీతిలో వాటాల కోసం మంత్రులు బహిరంగంగా కొట్లాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు దుకాణాలు తెరుచుకుని ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రులకు మరొక న్యాయమా? అని నిలదీశారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎపిసోడ్‌పై ఎఫ్ఐఆర్ ఎందుకు చేయలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు ఖాయం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రంలో ఒక చర్చనీయాంశంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ఈ ఎన్నికను ఎవరూ కోరుకున్నది కాదని. స్థానిక శాసనసభ్యులు స్వర్గస్థులు కావడం వల్ల ఈ ఎన్నికలు వచ్చాయన్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర రాజకీయాలలో మార్పు తెచ్చే ఎన్నిక అని చెప్పుకొచ్చారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, పదేళ్లకుపైగా కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్.. జూబ్లీహిల్స్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా డ్రైనేజీ పొంగిపొర్లుతోందని.. ఎక్కడ చూసినా చెత్తాచెదారంగా మారి ఒదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలించేది కాంగ్రెస్ కాదని.. మజ్లిస్ పార్టీ అంటూ దుయ్యబట్టారు.ఆ మూడు కుటుంబ పార్టీలే.పాతబస్తీలో మజ్లీస్ గుండాల కారణంగా చాలా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రాష్ట్రాన్ని పాలించాయన్నారు. నాడు కేసీఆర్ పాలనలో మజ్లీస్ పార్టీ భుజాల మీద మోశారని. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని తెలిపారు. ఈ మూడు పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. వీరందరూ కలిసి బీజేపీ పార్టీని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మంత్రి పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలే అని.. వారి కోసమే పని చేస్తాయని విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని పరోక్షంగా మజ్లీస్ పార్టీ ఏలాలని చూస్తో ఒదన్నారు. జూబ్లీహిల్స్‌ను మజ్లీస్ పార్టీకి అప్పజెప్పొద్దన్నారు సెంట్రల్ మినిస్టర్. హామీలు ఏమయ్యాయి?..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, మోటార్ సైకిళ్లు, తులం బంగారం ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు విపరీతమైన దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రూ. 4,000 ఏమయ్యాయని అడిగారు కేంద్రమంత్రి. వీటిపై యువకులు, మహిళలు కాంగ్రెస్‌ను నిలదీయాలన్నారు. ఇప్పటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీసీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇస్తామన్న లక్ష కోట్లు ఏమయ్యాయని.. ఎందుకు ఇవ్వలేదో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామన్నారని, ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనీసం స్ట్రీట్ లైట్లు కూడా వేయలేదని కేంద్రమంత్రి మండిపడ్డారు. వారికి ఓటేస్తే మజ్లిస్‌కు వేసినట్టే..ముఖ్యమంత్రి తిరిగే రూట్లలో కూడా స్ట్రీట్ లైట్లు లేవన్నారు. తెలంగాణలో బీజేపీ ఎదగకుండా అధికార పార్టీతో కలిసి మజ్లీస్ పార్టీ ప్రయత్నిస్తుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీకి ఓటు వేస్తే అది మజ్లీస్ పార్టీకి వేసినట్టే అని అన్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణలో భవిష్యత్ లేదని.. ఆ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్టే అంటూ కామెంట్స్ చేశారు. బీజేపీ కార్యకర్తలు నవంబర్ 11 వరకు నిబద్ధతతో పని చేయాలని.. ప్రజల మధ్యలో పని చేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి దీపక్ ప్రజల మధ్యలో ఉన్న నాయకుడన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పని చేశారన్నారు. బీజేపీ అభ్యర్థి అయిన దీపక్ కోసం పని చేయాలని.. కార్యకర్తలం అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మజ్లీస్ పార్టీ కబంధ హస్తాల నుంచి హైదరాబాద్‌ను రక్షించుకోవాలన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్‌లో న్యాయం గెలవాలని.. ప్రజలే గెలవాలని తెలిపారు. పేద ప్రజలకు బీజేపీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వెల్లడించారు. అందరికీ ఉచిత బియ్యాన్ని అందిస్తోందన్నారు. దేశానికి ప్రధాన మంత్రి మోదీ ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని.. పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే



**హైదరాబాద్, అక్టోబర్ 16:** డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వివాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండా కుటుంబ సభ్యులు అంటున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు ఓ మంత్రి ఇంట్లోకి వెళ్ళారు. మంత్రి కూతురు.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు అనేక మందిపై ఎలిగేషన్ చేశారు. సిమెంట్ కంపెనీల యజమానులను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. కాంగ్రెస్, కరెప్షన్ సమానంగా ప్రయాణం చేస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాలి. ఇది దోచుకునే ప్రభుత్వంగా మారిపోతోంది. టికెట్‌లు కూడా దోచుకునే వారికే ఇస్తున్నారు' అని మండిపడ్డారు.మంత్రి కూతురు చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దోచుకున్న సొత్తు పంచుకుంటున్నారని.. ఇప్పుడు దోచుకున్న సొత్తు పెంచుకునేందుకు తప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణను దోచుకున్న పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ.. అవినీతి, తప్పుడు పాలన, దోపిడీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.రామచంద్ర రావు ఇంకా మాట్లాడుతూ.. స్థానికంగా తయారైన వస్తువులు కొనుగోలు చేసే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. చేతి వృత్తులు భారత దేశంలో అనేక వస్తువులు ఉన్నాయని.. భువనగిరి, గద్వాల, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో చేతి వృత్తులకు ప్రత్యేకత ఉందని తెలిపారు. ఇలాంటి వృత్తి చేసేవారు ఈ మధ్య ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బీజేపీ ఆలోచన చేస్తోందన్నారు. భారత వస్తువులకు బయట కూడా డిమాండ్ రావాలని.. ఈ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత లెఫ్ట్ వింగ్ ఎక్ట్రీమిజంను నిర్మూలిస్తామని చెప్పామని.. నిన్న అనేక మంది మావోలు ప్రభుత్వం ముందు లొంగిపోయారన్నారు. చాలామంది అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగి పోయారనితెలిపారు. లెఫ్ట్ వింగ్ ఎక్ట్రీమిజం ఫ్రీ భారతదేశంగా మారుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.

# మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మా అమ్మను ఇష్టమొచ్చినట్లు తిట్టేవాడు. ఢిల్లీలో ఖర్గేతో మీటింగ్‌లో మా అమ్మను రేవంత్ రెడ్డి తిడితే ఆరోజు మా అమ్మ ఎంతో ఏడ్చింది అని సుష్మిత తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తెలంగాణలో మొత్తం భూములు కబ్జా చేస్తున్నారు. మంచిరేవులలో విల్లాలు కట్టుకున్న కొందరు వ్యక్తులు దారి కోసం ఎండోమెంట్ భూమిని అడిగారు.. అది ఇస్తే పక్కన ప్రైవేట్ ల్యాండ్ ఇస్తామని అన్నారు. ఈ ఫైల్ మీద కొండా సురేఖ సంతకం చేస్తే, జపాన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆ ఫైల్‌ను ఆపించాడు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తమ్ముళ్లు ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు.. అందుకే మా అమ్మ సంతకం పెట్టిన ఫైల్‌ను రేవంత్ రెడ్డి ఆపేశాడని సుస్మిత పేర్కొన్నారు.ఆ ఇద్దరు మంత్రులు, సీఎం తప్పనిన్నటి నుంచి మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయినా కూడా ఇప్పటి వరకు కొండా సురేఖతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని తెలుస్తోంది. ఇక పలువురు మంత్రులు సురేఖకు సంఘీభావం తెలిపినట్లు సమాచారం. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన మంత్రుల సంఘీభావం తెలిపారని వార్తలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్లో నిన్నటి హైడ్రామాపై చర్చిద్దామని కొండా సురేఖకు కొందరు మంత్రులు హామీ ఇచ్చారని సమాచారం.తాజాగా డిప్యూటీ సీఎంతో కొండా సురేఖ, సుష్మిత భేటీఈ పరిణామాల నేపథ్యంలో ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి కొండా సురేఖ, ఆమె కూతురు సుష్మిత భేటీ అయ్యారు. నిన్న రాత్రి జరిగిన పరిణామాలన్నింటిని భట్టికి సురేఖ వివరించారు. కాసేపట్లో మీనాక్షి నటరాజన్‌ను కొండా సురేఖ కలవనున్నట్లు తెలుస్తోంది.

# ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక: కొండా మురళి



**వరంగల్,అక్టోబరు 16:** ప్రజాస్వామ్యబద్ధంగా వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. పట్నాయక్ రిపోర్టుతోనే డీసీసీ అధ్యక్షుడిని ఏఐసీసీ గుర్తిస్తుందని చెప్పుకొచ్చారు. కొండా దంపతులకు ఓరుగల్లు ప్రజలు అండగా ఉన్నారని ఉద్ఘాటించారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా మురళి మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్‌లో తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతోండటంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి కొండా సురేఖ రాలేకపోయారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పట్నాయక్‌కి కొండా సురేఖ ఏ పరిస్థితుల్లో ఈ సమావేశానికి రాలేక పోతున్నారనే విషయాన్ని వివరించారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమంతో రాహుల్ గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. పోరాటాల గడ్డ ఓరుగల్లు అని కొండా మురళి అభివర్ణించారు.కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక: నవజ్యోతి పట్నాయ క్రృజాధారణ ఉన్న నాయకునికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కుంతుందని డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీల కులు నవజ్యోతి పట్నాయక్ స్పష్టం చేశారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. డీసీసీ అధ్యక్ష ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని తెలిపారు నవజ్యోతి పట్నాయక్.క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం డీసీసీ అధ్యక్ష ఎన్నిక పూర్తి అవుతుందని వివరించారు. కార్యకర్తలే కాంగ్రెస్‌కి బలమని కొనియాడారు. కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. తాను రిపోర్టు రాసి ఏఐసీసీకి అందిస్తానని.. అది తన బాధ్యత అని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నేతలు ఎవరి కైనా డీసీసీ కావాలని ఉంటే పేరు నమోదు చేసుకోవాలని నవజ్యోతి పట్నాయక్ సూచించారు

# నగరంలో రేవ్ పార్టీ భగ్నం చేసిన పోలీసులు



**రంగారెడ్డి:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీ కలకలం రేపింది. లింగంపల్లి గ్రామంలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఫాం హౌస్‌పై పోలీసులు దాడి చేసి రేవ్‌పార్టీని భగ్నం చేశారు. రేవ్‌పార్టీలో 25 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2 లక్షల 40 వేల నగదు, 15 మొబైల్ ఫోన్లు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రేవ్ పార్టీలో పాల్గొన్న వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే.. స్వాధీనం చేసుకున్న వాహనాలలో ఎమ్మెల్సీ వాహనం ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ స్టికర్ ఉన్న వాహనాన్ని పోలీసులు కనపడకుండా దాచేస్తున్నారని వార్తలు పుట్టుకొస్తున్నాయి. అయితే వాహనంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టిక్కర్లు, వాహనం లోపల కండువాలు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ స్టిక్కర్ కనిపించకుండా వైట్ పేపర్‌ను పోలీసులు అతికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న వారిని పోలీసులు తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ రేవ్ పార్టీ ఉదంతాలు వెలుగులోకి వస్తోన్నాయి. తాజాగా మహేశ్వరం పరిధి గట్టుపల్లి శివారులోని కోర్పోలు చంద్రారెడ్డి రిసార్టులో మంగళవారం రాత్రి జరుగుతున్న రేవ్ పార్టీని ఎస్‌వోటీ బృందం, మహేశ్వరం పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. దీనిలో 72 మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గాజుల రామారానికి చెందిన తిరుపతిరెడ్డి, రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్స్‌తో రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# 18న బీసీ బంద్‌లో పాల్గొంటాం బీఆర్ఎస్ బీసీ నేతలు



**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టబోయే బీసీ బంద్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో వీరు మీడియాతో మాట్లాడారు.తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామా చేయడానికి చూసింది. కానీ ఆ డ్రామా వర్కవుట్ కాలేదు. మేము అసెంబ్లీ లోనే చెప్పినం.. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని. కుల గణన సరిగా జరగలేదు. కులగణన సర్వే పత్రంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం తప్పు అని వారు పేర్కొన్నారు.గవర్నర్ వద్దకు తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీలో ధర్నా చేశారు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నాకు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారు. పార్టీల పరంగా ఎన్నికలకు వెళ్తామంటే తాము ఒప్పుకోమన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు వెళ్లాలి. చట్ట పరంగా షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలి. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. చట్టమే లేనిది జడ్జిలు తీర్పు ఎలా ఇస్తారు. అందరూ ఈ నెల 18వ తేదీన న బంద్‌కు సహకరించాలి. ప్రతి బీసీ బిడ్డ బంద్‌లో పాల్గొనాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై మడమ తిప్పేది లేదు'



**రామవరం, అక్టోబర్ 16 :** సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సింగరేణి మనుగడ కాపాడాలంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఏరియా జీఎం షాలెం రాజుతో సమావేశమైయ్యారు. ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొంతింటి పథకం అమలు చేయాలని, కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న డిమాండ్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నారని నేడు ప్రైవేటీకరణ వల్ల ఆ హక్కులు ఒక్కక్కోటిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని, సింగరేణిలో ప్రైవేటీకరణ అయితే పర్మినెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైంది కాదన్నారు .

# శివతత్త్వం: నిత్యం.. సత్యం.. అనంతం

పరమశివుడు అర్ధనారీశ్వరుడు. ఆదిభిక్షువు. భక్త వత్సలుడు. బోళాశంకరుడు. నిర్వికారుడు, నిరాకారుడు, నిరాడంబరుడు. ఇన్ని వేదాంత లక్షణాలున్న ఈశ్వరుడు ఏ శివక్షేత్రంలో చూసినా లింగాకారంలోనే కనపడతాడు కాని శరీరాకృతిలో దర్శనమివ్వడు. అదెలాగంటే ఒక వృత్తం తన ఆకారంలో చాలా గొప్పది. అది అనంతమైన మోతాదులో పెరుగుతూ వెళ్లినా దాని కేంద్రం ఒక్కటే. పరిపూర్ణ తత్త్వమనేది ఒక గోళానికి చెందింది. పరిపూర్ణమైన దానిలోని భాగాలన్నీ పరిపూర్ణాలే అని తెలుసుకోగలగడమే ఆధ్యాత్మిక సాధన! అందుకే పౌరాణికవేత్తలు సృష్టి యావత్తూ శివలింగమేనంటారు. అన్ని స్పందనలూ, చేతనలూ ఈశ్వరుడిలోనే, ఈశ్వరుడి వల్లనే అంటారు! అందుకే అటు అనంతం ఇటు అనంతం,"పైన అనంతం, కింద అనంతం చుట్టూ తిరిగి చూస్తే సర్వం లింగాకారమే... అదే శివతత్త్వం.

### ప్రతి చర్యలోనూ అంతులేనంతటి అంతరార్థం

శివుణ్ణి దిగంబరుడంటారు. దిగంబరుడంటే దిక్కులే వస్త్రాలుగా కలిగినవాడని అర్థం. అందుకే ఆయన సర్వాంతర్యామి అయ్యాడు. లోకంలో ప్రతివారు కీడును పోగొట్టుకోవడానికి, సంపదలు పొందడానికి మంగళకర ద్రవ్యాలైన సుగంధ చందనాదులను ధరిస్తారు. ఇవి మళ్లీ కోరికలు పుట్టిస్తాయి. కోరికలు లేనివాడయిన శివునికి వీటితో పనిలేదు. అందుకే అన్నింటికీ దూరంగా ఉంటాడు. భాగ్యవంతుడు కాకున్నా కోరిన వారికి సకల సంపదలను ప్రసాదిస్తాడు. సంచరించేది శ్మశానంలోనే అయినా, లోకాన్నిటినీ శాసించ గలడు. తనకే సంపదలూ లేకపోతేనేం, ఆయన అనుగ్రహమే గొప్ప సంపద. అంటే మనకు ఏమీ లేకపోయినా, అవతలి వారికి ఇవ్వాలన్న మనసు ఉంటే చాలనీ, పైపై ఆడంబరాలు లేకున్నా, గొప్ప కార్యాలు సాధించడానికి అదేమీ అడ్డం కాదన్నది ఆయన రూపంలోని, చర్యలలోని అంతరార్థంగా భావించాలి.



మహేశ్వరుని వంటి నిరాడంబరుడు మనకెక్కడా దర్శనమివ్వడు. గజచర్మం కట్టుకుంటాడు. చేతిలో కపాలం పట్టుకుని బిచ్చమెత్తుకుంటాడు. కాష్టాలవాడలో కాపురముంటాడు. విషపు నాగులను మెడనిండా మాలలుగా ధరిస్తాడు. రుద్రాక్షపూసల్ని వంటినిండా అలంకరించుకుంటాడు. ఆయన సిగలో చంద్రుడున్నాడని గొప్పలు పోదామంటే అదీ కుదరదు. ఆ శిరస్సున ఉండే చంద్రుడు వెన్నెల సోనలు కురిపించే నిండు చందురుడేమీ కాదు. సన్నని చంద్రరేఖ. పోనీ, సరైన వాహనమైనా ఉందా అంటే లేదు. ముసలి ఎద్దునెక్కి ఊరేగుతాడు. ఆయనని సేవించే పరిజనం ఏమైనా పెద్దవాళ్లా అంటే ప్రమద గణాలు, భూతగణాలే. అయితేనేం, వారితోనే ఆయన జగత్ ప్రసిద్ధుడయ్యాడు.

### మహా విరాగి

ఎంత పేదవారయినా సరే, పెళ్లికి పట్టుబట్టలు కట్టుకుంటారు, వంటికి చందనాలు అద్దుకుంటారు. సుగంధ పరిమళాలతో కూడిన పూదండలను అలంకరించుకుంటారు. వేగంగా సంచరించే పక్షినో, జంతువునో వాహనంగా చేసుకుంటారు. పెళ్లికి అందరూ రాగలిగేందుకు అనువైన ముహూర్తాన్ని చూసి పగలు లేదా సాయంత్రం పెళ్లి పెట్టుకుంటారు. కానీ, పరమ విరాగి అయిన శివుడేమో పెళ్లికి కూడా గజచర్మమే కట్టుకు తిరుగుతాడు. ముసలి ఎద్దునెక్కి వూరేగుతాడు. ఏ వాసనా లేని తుమ్మిపూలు చాలంటాడు. బూడిద పూసుకు తిరుగుతాడు. ఒక విందూ లేదూ, వినోదమూ లేదు. తన భక్తులు తనకు నవకాయ పిండివంటలు వండి నివేదించనక్కరలేదు. కటిక ఉపవాసముంటే చాలంటాడు. తనకోసం ఒక పూట మేలుకుని ఉంటే మంచిదంటాడు.

### అర్ధనారీశ్వరత్వం

శివుడెలా ఉంటాడో, ఆయన భార్య పార్వతి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఆయన గజచర్మమే చుట్టుకున్నా, ఆవిడ మాత్రం పట్టుబట్టలు కట్టుకుంటుంది. ఒంటినిండా నగలు ధరిస్తుంది. శరీరానికి చందనం అద్దుకుంటుంది. సింహాన్ని వాహనంగా చేసుకుని నవరత్న ఖచిత సింహాసనంపై ఆసీనురాలవుతుంది. తనకు లేవు కదా అని ఆయన తన దేవేరి అయిన పార్వతిని పట్టుబట్టలు కట్టుకోవద్దనలేదు. ఆభరణాలు ధరించవద్దని కానీ, అలంకారాలు



చేసుకోవద్దని కానీ శాసించలేదు. ఆమెను ఆమెగా ప్రేమించాడు. తన శరీరంలో సగభాగాన్ని ఆమెకు ఇచ్చేశాడు.

శివతత్త్వాన్ని అలవాటు చేసుకోవడమంటే నిరాడంబర జీవితాన్ని ఎంచుకోవడమేనని వేదాంతులు, పండితులు చెబుతారు. ఎందుకంటే అది అనుభవంలోకి వస్తే తప్ప అర్థం కాదు. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఫలానా ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుంచి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతా లయమైపోతున్నదో అదే శివతత్త్వం. దీని నుంచి బయటకు వెళ్లడానికి వీలుకాదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. ఆయన విశ్వరూపుడు. అదే సమయంలో ఆయన రూపం లేనివాడు, నిరాకారుడు. ఒకవైపు రుద్రమూర్తి. మరోవైపు బోళాశంకరుడు. సుందరేశుడు ఆయన. సౌందర్యానికి అధిపతీ ఆయనే.అదే సమయంలో భయంకరమైన అఘోర రూపం కూడా ఆయనదే. ఆనంద తాండవంలో చైతన్య శీలతనూ, ధ్యానంలోని స్థిరత్వాన్నీ, చీకటినీ, వెలుగు నూ, అమా యకత్వాన్నీ, తార్కికబుద్ధినీ, దయాగుణాన్నీ.. అన్నింటినీ కలగలిపి ఒక్కటిగా పంచేదే శివతత్త్వం. ఇది ఒక లీల. విశ్వచైతన్యపు ప్రదర్శన. ఎలాగైతే నాట్యమూ, నాట్యకారుడూ విడివిడిగా ఉండ లేరో.. అలాగే సృష్టి, సృష్టికర్త వేర్వేరు విషయాలు కావు. ఈ సత్యమే నటరాజ స్వరూపంలో కనిపిస్తుంది. ఈ రూపంలో పంచభూతాలు గోచరిస్తాయి. నటరాజు స్వయంగా చైతన్య స్వరూపం. ఆయన ఆనం ద నర్తనమే ఈ విశ్వం. ఆ సత్యమే శివతత్త్వం. ఆ ఆనందాన్ని అనుభవించగలిగే పర్వదినమే మహా శివరాత్రి. భక్తులు ఉపవాస జాగరణలు చేసేది ఆ అలౌకిక ఆనందాన్ని ఆస్వాదిం చేందుకే!

### మృత్యుంజయం

అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావు లేదు. అది ఒక శరీరం నుంచి మరొక శరీరానికి ప్రయాణిస్తుంది. మృత్యుంజయత్వం అంటే ఈ అశాశ్వతమైన జీవనంపై గెలిచి, మనసు శాశ్వతత్వానికి చేరుకోవడం. నేను శాశ్వతం, ఎన్నటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నదని మనసు గ్రహిస్తుంది. అప్పుడు భయం ఉండదు. భయం అనేది మృత్యువుకు గల సంకేతాలలో ఒకటి. భయాన్ని జయించినపుడు ఈ అశాశ్వతమైన విషయాలను గుర్తుంచుకోవడం మానేసి, ఎన్నటికీ నాశనం కాని దానికోసం కదులుతాం. మనం ఈ రెండింటి కలయికగా ఉన్నాం. ఆత్మ... నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలాసార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసును ఈ పరిమితమైన గుర్తింపు నుంచి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపు దిశగా మృత్యుంజయ మంత్రం తీసుకెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉంది. ఆకాశమే కేశాలుగా గల అమిత బలవంతుడైన శివుడు మనల్ని బలవంతునిగా చేయుగాక. ఏ బంధాలూ లేని ఆ పరమ శివుడు మనల్ని అన్ని బంధాల నుంచి విముక్తుణ్ని చేయుగాక అని అంతరార్థం.

### మారేడుతో ఎందుకు పూజిస్తారు?

మహాశివుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. అందుకే మారేడును 'శివేష్ట' అని అంటారు. మారేడు ను బిల్వం అని కూడా అంటారు. బిల్వం అంటే శ్రీఫలం. అంటే లక్ష్మీదేవికి ఇష్టమైన ఫలాలను ఇచ్చేదనీ, సిరిని తెచ్చే ఫలం కలది అని అర్థం. మారేడు మంగళకరమైనది. మారేడు పత్రాలు త్రిశిఖలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతంగా భావిస్తారు. బిల్వపత్రాలతో పూజించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంది. గాలిని, నీటిని శుభ్రపరచడంలో మారేడు ఆకులను మించినవి లేవు. ఈ చెట్టు గాలి శరీరానికి సోకినా, ఈ గాలిని పీల్చినా జబ్బులు రావు. బాహ్య, అంతర కణాలను శుద్ధి చేసి, శరీరాన్ని శ్రేష్ఠంగా ఉంచుతుంది. దేవాలయం గర్భగుడిలో గాలి సోకదు, సూర్యకిరణాలు ప్రసరించవు కనుక స్వచ్ఛత కోల్పోయే అవకాశం వుంది. అలాంటి వాతావరణంలో మారేడు ఆకులు స్వచ్ఛతను కలుగచేస్తాయి. అది మారేడు విశిష్టత. సూర్యుడిలో ఉండే తేజస్సు మారేడులో ఉంటుంది. శరీరం లోపలి భాగాల్లో, బయట వాతావరణంలో ఎక్కడ చెడు ప్రభావం ఉన్నా, దాన్ని హరిస్తుంది. మారేడు వల్ల తన భక్తులకు ఇన్ని ప్రయోజనాలున్నాయి కనుకనే మారేడంటే శివుడికి మహా ఇష్టం కాబోలు.

## తెమడ రంగును బట్టి జబ్బును ఊహించవచ్చు!



మనకు కొన్నిసార్లు దగ్గు వచ్చి తెమడ / కళ్లె / గల్ల పడుతుంటుందన్న విషయం తెలిసిందే. ఇలా తెమడ / కళ్లె / గల్ల పడటాన్ని తడి దగ్గు అంటుంటారు. ఇలా పడే తెమడ (కళ్లె) రంగును బట్టి రకరకాల వ్యాధులను కొంతవరకు అనుమానించి, వాటికి తగిన విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించవచ్చు.

ఉదాహరణకు తెమడ రంగు...

ఆకుపచ్చగా ఉంటే... దాన్ని సూడోమోనాడ్ అనే కుటుంబానికి చెందిన సూడోమొనాస్ అనే ఒక రకం బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల దగ్గు వస్తుండవచ్చు.

పసుపుపచ్చగా ఉంటే... క్లెబ్‌సిల్లా నిమోనియా తరహా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు వచ్చే దగ్గుతో పాటు ఈ రంగులో తెమడ (కళ్లె) పడవచ్చు.

ఎర్రగా ఉంటే... సూడోమొనాలీ, నీమోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు ఎర్రరంగులో కళ్లెపడవచ్చు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు కూడా ఎర్రరంగు కళ్లె పడవచ్చు. అయితే ఇలా ఎర్రరంగు పడ్డప్పుడల్లా అది క్యాన్సర్‌కు సూచన అని ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఇలా కనిపించేవాళ్లలోనూ క్యాన్సర్ ఉండేవారి శాతం చాలా తక్కువ.

నల్లగా ఉంటే... కాలుష్యం బారిన పడటం, పొగతాగడం వంటివి జరిగి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తే అప్పుడు దగ్గుతో పాటు వచ్చే కళ్లె నల్లగా ఉండవచ్చు.

# భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ విహారం.. ఖండాంతరాలు దాటి..

**భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ... మన పక్షి ప్రేమికుడు సలీం అలీ మానసపుత్రిక. పక్షులు... ఖండాలు దాటి వస్తాయి. పర్యాటకులు... దేశాలు దాటి వస్తారు. పిల్లలు... ఏకంగా బడినే తెచ్చేస్తారు.**

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ రాజస్థాన్‌లో ఉంది. ఈ ప్రదేశం దేశరాజధాని ఢిల్లీకి ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కు సమదూరంలో ఉంది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత పశ్చిమంగా యాభై కిలోమీటర్లు ప్రయాణిస్తే భరత్‌పూర్‌లో ఉంటాం. ఏటా ఇక్కడికి సైబీరియా పక్షులు వస్తాయి. ఇక్కడ ఉన్నవి, అతిథులుగా వచ్చినవి కలిపి మొత్తం 370 పక్షిజాతులను చూడవచ్చు. అందుకే ప్రపంచంలోని ఆర్నిథాలజిస్టులు భరత్‌పూర్‌కి క్యూ కడతారు. ఏడాదికి లక్ష మంది పర్యాటకులకు తగ్గరు, వారిలో యాభై వేల మంది విదేశీయులే. స్కూలు పిల్లలైతే ఆ పరిసరాల జిల్లాలే కాదు ఢిల్లీ నుంచి కూడా ఎక్స్‌కర్షన్‌కి భరత్‌పూర్‌కి వస్తారు. పిల్లలకు వంద పేజీల పుస్తకంతో కూడా చెప్పలేనన్ని సంగతులను ఒక్క టూర్‌తో చెప్పవచ్చు. అందుకే బడి అప్పుడప్పుడూ అడవిలోకి వచ్చేస్తుంటుంది.

### ఏనుగు అంబారీ!

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీలో ఎలిఫెంట్ సఫారీ, జీప్ సఫారీతోపాటు రిక్షా సఫారీ కూడా ఉంటుంది. పక్షులు శబ్దాలకు బెదిరి ఎగిరిపోకుండా ఉండాలంటే ఏనుగు మీద కానీ రిక్షాలో కానీ వెళ్లాలి. రిక్షావాలానే గైడ్‌గా వ్యవహరిస్తాడు. దట్టమైన అటవీప్రదేశంలోకి వెళ్లడానికి మాత్రం జీప్ సఫారీనే మంచి ఆప్షన్. ఇక్కడ సఫారీ పగలు మాత్రమే. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుంది. బర్డ్ శాంక్చురీ ప్రవేశ ద్వారం దగ్గరే జీప్ బుక్ చేసుకోవాలి. మితిమీరిన శబ్దాలను, హారన్‌లను అనుమతించరు. సొంత వాహనంలో వెళ్లినా సరే శాంక్చురీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఆ వాహనాన్ని వదిలి టూరిజం శాఖ వాహనాల్లోనే లోపలికి వెళ్లాలి. ఇక్కడ ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్‌ను అనుమతిస్తారు. కానీ ఎంట్రీ టికెట్‌తోపాటు కెమెరాలకు చార్జ్ చెల్లించాలి.

### వేటాడే అడవి కాదిప్పుడు

ఇది ఒకప్పుడు భరత్‌పూర్ రాజుల వేటమైదానం. బ్రిటిష్ వైశ్రాయ్‌లు కూడా ఏటా ఇక్కడ డక్‌షూట్ నిర్వహించేవారు.

ఒక ఏడాది వైశ్రా య్ లార్డ్ లినిత్‌గా వేటలో వేలాది పక్షులు వేట ఆనందానికి బలయ్యాయి.

ప్రసిద్ధ పక్షి ప్రేమికుడు సలీం అలీ కృషితో నలభై ఏళ్ల కిందట ఈ ప్రదేశం పక్షి సంరక్షణ కేంద్రంగా మారింది.

1985లో ఇది వర ల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందింది.

అడవిలో నేల రాళ్ల మయం. సన్నటి కాలిబాట వంటి రోడ్డు కూడా ఉండదు. రాళ్లబాటలోనే నడవాలి. కాబట్టి ఈ టూర్‌లో మంచి షూస్ ధరించాలి.

ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, జైపూర్ టూర్ ప్లాన్‌లో భరత్‌పూర్ కూడా ఇమిడిపోతుంది.

ఇదే మంచికాలం!

ఖండాంతరాల నుంచి వచ్చే వలస పక్షులను చూడాలంటే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో వెళ్లాలి. ఆహ్లాదకరంగా వెకేషన్ కోసమే అయితే ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఎప్పుడైనా వెళ్లవచ్చు. గడ్డకట్టే చల్లని వాతావరణం నుంచి సమశీతోష్ణమైన వాతావరణాన్ని వెతుక్కుంటూ వచ్చే ఈ పక్షులకు ఆరు నెలల పాటు మంచి విడిది భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ. ఏదైనా కారణం చేత ఒక ఏడాది నీటి నిల్వలు లేకపోయినట్లయితే ఈ పక్షులు నీళున్న వేరే ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. ఒకసారి ఈ చక్రం గాడి తప్పితే మళ్లీ పక్షులు ఈ ప్రదేశానికి రావడానికి చాలా ఏళ్లు పడుతుంది. ఈ బర్డ్ శాంక్చురీ అసలు పేరు కేలాదేవ్ నేషనల్ పార్క్. ఈ పక్షి సంరక్షణ కేంద్రం భరత్‌పూర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే



భరత్‌ఫూర్ శాంక్చురీగా వాడుకలోకి వచ్చింది. ఆకాశంలో ఉండే ఇంద్రధనస్సు నేలకు దిగి పక్షుల రెక్కల్లో ఒదిగిపోయినట్లు ఉంటుంది. రంగురంగుల పక్షులు నీటిలో మునిగి చేపలు పట్టుకుని కడుపు నిండిన తర్వాత ఒడ్డుకు చేరతాయి. తడిసిన రెక్కలను విప్పార్చి సన్‌బాత్ చేస్తున్న దృశ్యం ఈ టూర్‌లో కనువిందు చేసే మరో ప్రత్యేకత.







# సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత

లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుది సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.


కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజలందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో


రాణి మహల్

మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

### 14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని


స్కంద పుష్కరిణి

నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా


రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.


ఏకశిల ధ్వజస్తంభం

## బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

*ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.*



అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

## ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.




## ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.



ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేననీ, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

## 137 టన్నుల బండ రాయి..

### పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్టే ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.





## మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్

జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా ఆప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి. జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చేస్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.



# తెలంగాణలోని నిగూఢ రత్నాలు..

## ఈ 8 దర్శనీయ ప్రాంతాలు..!

హైదరాబాద్: కరోనా మహమ్మారి కారణంగా గత రెండేండ్ల నుంచి సరదాగా విహారయాత్రలు, తీర్థయాత్రలు చేసేవాళ్ల సంఖ్య తగ్గిపోయింది. అయితే, ప్రస్తుతం వైరస్ కట్టడి కోసం వ్యాక్సిన్‌లు సమృద్ధిగా అందుబాటులోకి రావడంతో మళ్లీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. కానీ, మునుపటికి ఇప్పటికి ప్రాధాన్యతలు మారాయి. కరోనా భయాల నేపథ్యంలో జనం గతంలోలా సుధూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇష్టపడటంలేదు. దగ్గరి ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు. కాబట్టి తెలంగాణలో ఇప్పటికీ చాలామందికి తెలియని రత్నాలవంటి 8 దర్శనీయ ప్రాంతాల గురించి ఇక్కడ తెలియజేస్తున్నాం.



మల్లారం ఫారెస్టులోని 145 కోట్ల ఏండ్ల నాటి అతిపురాతన శిల..

### మల్లారం ఫారెస్ట్



ఇది ఉరుకులు, పరుగుల పట్టణజీవనశైలికి దూరంగా నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది. అనువైన రవాణా సౌకర్యం కూడా కలిగిన ఈ ప్రాంతానికి హైదరాబాద్ నగరం నుంచి కేవలం 200 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఫారెస్ట్ ట్రెక్కులు, ప్రసిద్ధ బౌద్ధ దేవాలయాలు, వ్యూపాయింట్ టవర్ ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు. అంతేగాక వలస పక్షులు, జంతువులు 145 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శిల మనలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్తాయి. ఆదిమకాలపు పరిసరాలు, స్వచ్ఛమైన గాలి, పక్షుల కిలకిలారావాలు మనలను మంత్రముగ్ధులను చేస్తాయి. ప్రకృతి ప్రేమికులకు ఇంతకంటే ఇంకేం కావాలి%ా?

### యెల్లేశ్వరగట్టు ద్వీపం

ఈ చూడచక్కని యెల్లేశ్వరగట్టు ద్వీపం నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్‌లో ఉన్నది. ఈ ద్వీపం మర్మ ద్వీపంగా ప్రసిద్ధి చెందింది. నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్స్ మధ్యలో ఉన్న ఈ ద్వీపం చూపరులను ఆకట్టుకుంటున్నది. చాలాకాలంగా మరుగునపడిన ఈ ద్వీపానికి హైదరాబాద్ నుంచి మూడు గంటల్లో చేరుకోవచ్చు. దూరం 169 కిలోమీటర్లు. ఈ ద్వీప శిఖరానికి బోటు సౌకర్యం ఉంటుంది. అక్కడ ఒకరాత్రి బసచేయడం వర్ణించలేని అనుభూతి. రూ.1500 చెల్లిస్తే మత్స్యకారులు అక్కడికి తీసుకెళ్తారు. రాత్రి బస అక్కర్లేదనుకునేవారు రూ.200 టికెట్‌తో వెళ్లిరావచ్చు.

### జన్నారం ఫారెస్ట్

ప్రకృతి రమణీయమైన ఈ అభయారణ్యాన్ని సందర్శించేందుకు శీతాకాలం అనువైనది. ఇక్కడ అటవీ జీవరాశులను వీక్షించడానికి జీప్ సఫారీల వంటి సౌకర్యాలు ఉంటాయి. అడవుల్లోని అరుదైన జంతువులను చూడటానికి బస వసతి కూడా ఉంటుంది. హైదరాబాద్ నుంచి 290 కి.మీ దూరం, నిర్మల్ నుంచి 80 కి.మీ. దూరం ఉంటుంది. అక్కడి నుంచి 50 కి.మీల దూరంలో కడెం ప్రాజెక్టు ఉంటుంది. కడెం నుంచి మరో మరో 30 కి.మీ.లు ప్రయాణిస్తే జన్నారానికి చేరుకోవచ్చు.

### దేవరకొండ కోట



రాష్ట్రంలో అద్భుతమైన నిర్మాణ సౌందర్యంగల, నిగూఢ రత్నాలు కలిగిన అపురూప కట్టడంగా దేవరకొండ కోటను చెప్పవచ్చు. నల్గొండలోని దేవరకొండ అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ కోట ఉన్నది. కోటలోని ప్రతి మూలలో అక్కడి పాలకుల ధైర్యసాహసాలు, పోరాట పటిమలు, విజయాలకు సంబంధించిన గాథలు కనిపిస్తాయి. ఇవన్నీ సందర్శకులను చారిత్రిక పుటల్లోకి తీసుకెళ్తాయి. ఈ కోటపై నుంచి పరిసరాల్లోని ఏడు కొండలను, భారీ బండరాళ్లను, దట్టమైన అడవిని దర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి 117 కిలోమీటర్ల దూరంలో ఈ కోట ఉన్నది. నాగార్జునసాగర్ దారిగుండా మూడు గంటల్లో చేరుకోవచ్చు. నల్లగొండ టౌన్ నుంచి కేవలం గంట సమయం మాత్రమే పడుతుంది.

### నగునూరు కోట

రాష్ట్రంలోని కాకతీయ రాజవంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన కోటలలో నగునూరు కోట కూడా ఒకటి. ఈ కోట 12వ, 13వ శతాబ్దాలకు చెందిన పలు ఆలయాలకు నిలయం. కోట లోపల కల్యాణి, చాళుక్య, కాకతీయుల కాలం నాటి అనేక శిథిలమైన దేవాలయాలు ఉన్నాయి. మధ్యయుగకాలంలో ఈ కోట రాజకీయ, మతపరమైన కార్యక్రమాలకు కేంద్రంగా విలసిల్లినదని ఇక్కడ లభించిన శాసనాలను బట్టి తెలుస్తున్నది. ఈ నగునూరు కోట జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్నది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి 61 కిలోమీటర్ల దూరంలో, జగిత్యాల దాదాపు 11 కి.మీ దూరంలో ఉన్న ఈ కోటకు రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

### ఖిలా ఘన్‌పూర్

ఖిలా ఘన్‌పూర్ రాష్ట్రంలోని అత్యంత చారిత్రకత కలిగిన ప్రదేశాలలో ఒకటి. మహబూబ్‌నగర్ సమీపంలో ఉన్న ఈ కోట గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మీరు మీ విలువైన సమయాన్ని ప్రకృతి అందాల నడుమ ప్రశాంతంగా గడుపాలని చూస్తున్నట్లయితే.. తప్పక అన్వేషించాల్సిన ప్రదేశం ఇదే. కింద నుంచి ఈ కోటపైకి వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతుంది. కోటపైకి ఎక్కేసరికి బాగా అలసిపోయినప్పటికీ.. దానిపై నుంచి అందమైన ప్రకృతిని వీక్షించగానే మీ అలసట మటుమాయం అవుతుంది. కోటపై నుంచి ఘన్‌పూర్ చెరువు కడు సుందర దృశ్యంగా కనిపిస్తుంది.

### గౌతమేశ్వరాలయం



మంథనిలోని ఈ గౌతమేశ్వర ఆలయం గొప్ప చారిత్రకమైన పురావస్తు, మతపరమైన ఆధారాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఈ ఆలయం వేద అభ్యాసానికి పురాతన ఉదాహరణగా పరిగణించబడుతున్నది. నాడు అందంగా చెక్కబడిన ఈ ఆలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరిన గోడలు, చెట్ల పొదలు కమ్మిన శిల్పాలతో శిథిలావస్థలో ఉన్నది.

### పాకాల చెరువు

పాకాల చెరువు క్రీ.శ.1213 నాటిది. ఇది పూర్తిగా ఈ మానవ నిర్మిత సరస్సు. అభయారణ్యం లోపల ఉన్నది. ఈ చెరువు వీక్షణం ఒక కొత్త అనుభూతినిస్తుంది. అక్కడికి చేరుకోగానే మీకు ప్రకృతి రమణీయమైన మలుపుల రోడ్లు, అంతులేని విశాలమైన పచ్చని ప్రదేశాలు, రోడ్‌సైడ్ స్టాల్స్, స్నేహపూర్వక మనుషులు స్వాగతం పలుకుతారు. ఈ చెరువును పూర్తిగా వీక్షించాలంటే రూ.300 ఇచ్చి బోట్‌లో వెళ్లవచ్చు. అక్కడి వెళ్లేవారికి పాకాలలోని హరిత హోటల్‌లో వసతి సౌకర్యం కూడా ఉన్నది. ఈ చెరువుకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి నాలుగు గంటలు, వరంగల్ నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది.



# పెయింటింగ్ లెహంగా.. కొంచెం వెస్ట్రన్ స్టైల్‌లో..!

వేడుక అయినా అమ్మాయిలకు వెంటనే గుర్తుకు వచ్చేది లెహంగా! పూర్తి సంప్రదాయంగా కాకుండా... కొంచెం వెస్ట్రన్ స్టైల్ కూడా మిక్స్ అవాలని కోరుకుంటారు. అందుకు సరైన ఎంపిక ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తో ముస్తాబు చేసిన ముచ్చటైన లెహంగా!! దినచర్యలో భాగంగా ఉదయాన్నే పూలను సేకరించే చేతులు, అందంగా అలంకరించుకుంటున్న అతివలు, ఆనంద నృత్యకేళీ, అంబారీ యాత్ర... బొమ్మలా కనిపించే అమ్మాయిల లెహంగా పైన రూపుదిద్దుకున్న అందమైన ఈ బొమ్మలు మరింత ఆకర్షణీయంగా చూపులను కొల్లగొడుతున్నాయి. సంప్రదాయ వేడుకలకు, వెస్ట్రన్ గెట్ టు గెదర్‌లకు మరిన్ని వన్నెలను అద్దుతున్నాయి. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో వచ్చిన కొత్త నైపుణ్యాలు, మరిన్ని డిజైన్లు లెహంగాలను మరింత వైభవంగా అలంకరిస్తున్నాయి. ఎంబ్రాయిడరీ–పెయింటింగ్ కాంబినేషన్‌లోనూ వచ్చే డిజైన్లు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.





# రూ.99కే గూగుల్ ప్లే పాస్.. దీని వల్ల ఏంటి ఉపయోగం?

ఈరోజుల్లో స్మార్ట్‌ఫోన్లు వాడనివాళ్లు చాలా తక్కువ. రోజురోజుకూ స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. మన దేశంలో ఆండ్రాయిడ్ ఫోన్లనే ఎక్కువగా జనాలు వాడుతారు. ఎందుకంటే ఆ ఫోన్లే చీప్ అండ్ బెస్ట్. ఐఫోన్ కొనాలంటే వేలకు వేలు వెచ్చించాల్సిందే. ఐఫోన్ ఐవోఎస్‌తో పని చేస్తుంది. ఇతర స్మార్ట్‌ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ ఓఎస్‌తో నడుస్తాయి. ఆండ్రాయిడ్ యాప్స్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది.అందులో కొన్ని ఫ్రీ యాప్స్ ఉంటాయి. మరికొన్ని ప్రీమియం యాప్స్ ఉంటాయి. ప్రీమియం యాప్స్ కొనుగోలు చేయాలంటే కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మరికొన్ని యాడ్స్ ఫ్రీ యాప్స్ కూడా ఉంటాయి. దానికోసమే.. గూగుల్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. 2019లోనే యూఎస్‌లో ఈ సర్వీస్ అందుబాటులోకి రాగా.. భారత్‌లో తాజాగా ఈ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది.దాన్నే గూగుల్ ప్లే పాస్‌గా పిలుస్తారు. దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి నెల వారీ ప్లాన్స్ ఉంటాయి.. వార్షిక ప్లాన్స్ ఉంటాయి. నెలకు రూ.99 లేదా.. సంవత్సరానికి రూ.889 చెల్లించాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే పాస్‌కు సబ్‌స్క్రైబ్ చేసుకున్నాక.. వివిధ యాప్స్, గేమ్స్‌కు కేవలం ఈ పాస్ ఉన్నవాళ్లకే యాక్సెస్ ఉంటుంది. స్పోర్ట్స్, పజిల్స్, యాక్షన్ గేమ్స్ లాంటి వాటి యాక్సెస్ ఉంటుంది. పాపులర్ గేమ్స్ అయిన జంగిల్ అడ్వెంచర్స్, వరల్డ్ క్రికెట్ బ్యాటిల్ 2, మాన్యుమెంట్ వ్యాలీ లాంటి యాప్స్‌ను ఈ పాస్ ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చు.

# కాసులు కురిపిస్తున్న కరివేపాకు

**ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం**

**తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభం**

**ఒకటిన్నర ఎకరాల్లో కరివేపాకు, కొత్తిమీర, మెంతెం కూర సాగు**

**ఆదర్శంగా నిలుస్తున్న జంగం జగదీశ్**

**బొంరాస్‌పేట:** తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయొచ్చన్న ఆలోచన తక్కువ మంది రైతుల్లో ఉంటుంది. మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ జంగం జగదీశ్ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ సాగు చేస్తూ లాభాలను గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. జగదీశ్‌కు హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. 2019 మే నెలలో బోరు వేస్తే ఐదు అంగుళాల నీళ్లు పడ్డాయి. సమృద్ధిగా ఉన్న నీటితో రెండున్నర ఎకరాల్లో లాభాలు వచ్చే కరివేపాకు పంటను సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఏడాది జూలై నెలలో రూ.15 వేలతో 40 కిలోల కరివేపాకు విత్తనాలను కొనుగోలు చేసి 30 గుంటల పొలంలో విత్తాడు. పొలం దున్ని విత్తనాలు వేసే వరకు రూ.50 వేలు ఖర్చయ్యాయి. సంకరజాతి విత్తనాలు కావడంతో ఆరు నెలల తరువాత 2020 జనవరిలో కరివేపాకు చెట్లు పెరిగాయి. జనవరి నుంచి నేటి వరకు కరివేపాకుతో రోజుకు రూ.వెయ్యి సంపాదిస్తున్నాడు. కరివేపాకు రెమ్మలను కట్టలుగా కట్టి తాండూరు, కొడంగల్, పరిగి పట్టణాలకు వెళ్లి రూ.2లకు ఒక కట్ట చొప్పున వ్యాపారులకు అమ్మి వస్తున్నాడు. కరివేపాకుతో ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం వచ్చిందని జగదీశ్ తెలిపాడు. ఒకసారి విత్తనాలను నాటితే 25 సంవత్సరాల వరకు చెట్ల నుంచి కరివేపాకు తీసుకోవచ్చని పేర్కొంటున్నాడు. నీటి వినియోగం కూడా చాలా తక్కువని, వేసవి, చలి కాలంలో పదిహేను రోజులకు ఒకసారి నీళ్లు పెడితే సరిపోతుందని చెప్పాడు. వర్షాకాలంలో కురిసే వర్షంతోనే కరివేపాకు పెరుగుతుందని తెలిపాడు. తరుచూ కలుపు తీస్తూ, పురుగు రాకుండా మందులు పిచికారీ చేస్తూ మొక్కలను జాగ్రత్తగా కాపాడుతున్నానని వివరించాడు.



# లవ్ మ్యారేజి చేసుకోవాలని అనుకుంటున్నారా?

## ఇక్కడి అమ్మాయిల ఓపెన్ ఆఫర్

'మా గ్రామంలోని అందమైన, చలాకీ అమ్మాయిలకు పనిమంతులైన పెండ్లి కొడుకులు కావలెను. మీ నైపుణ్యం, తెలివితేటలు ఉపయోగించి ఇక్కడి అమ్మాయిలను ప్రేమించి పెండ్లి చేసుకునే సదుపాయం కూడా కలదు. ఏదో పేరుకు మాత్రమే ప్రేమిస్తే సరిపోదు.. ఇరుపక్షాలు ఒప్పుకొంటేనే వివాహం. అయితే, ఆ తర్వాత మా గ్రామంలో ఉండేందుకు మాత్రం అబ్బాయిలకు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి' అంటూ ఆ మధ్య ఓ ప్రకటన హోరెత్తింది. ఆసక్తికరంగా ఉంది కదూ! అయితే, చదవండి.



ఉదయం పదింటికి నిద్రలేచి, బెడ్ కాఫీ తాగి, స్నానం చేసి.. ఆ తర్వాత పనులు చూసుకునే రకం కాదు అక్కడి అమ్మాయిలు. కోడి కూతతో మేల్కొంటారు. పలుగూ పార పట్టుకొని పొలానికెళ్తారు. ఉదయమంతా పొలం పనులు చూసుకొని, మధ్యాహ్నం చదువుకుంటారు. సాయంత్రం మళ్లీ చిన్నచిన్న పనులుంటే పూర్తిచేసుకొని చర్చికి వెళ్తారు. 'మదర్ హౌస్'లో తోటి యువతులతో పాటలు పాడుతూ, కథలు చెప్పుకొంటూ సరదాగా కాలక్షేపం చేస్తారు. మంచీచెడ్డ మాట్లాడుకుంటారు. కుటుంబానికి, బంధాలకు, బంధుత్వాలకు చాలా మర్యాద ఇస్తారు. పొలం పనికి వెళ్తారు కదా.. నల్లగా, చామనఛాయతో ఉంటారేమో అనుకోకండి. అప్సరసలకు తీసిపోరు. దేవకన్యలను తలపించే దేహాలు వారివి. ముట్టుకుంటే కందిపోయే రకం. అలాంటి అమ్మాయిలు సరైన జోడీ కోసం వెతుకుతున్నారు. మీరింకా బ్రహ్మచారులా? పెండ్లీడు వచ్చిందా? విదేశీ అమ్మాయిలను ప్రేమించి సంప్రదాయబద్ధంగా పెండ్లి చేసుకునే కోరిక ఉందా? అయితే బ్రెజిల్‌లోని నోయివా డొ కోర్డెరో వెళ్లండి.

### ఇదీ ఆ ఊరి కథ..

బ్రెజిల్‌కు చెందిన మారియా సెన్హోరిన్హా 1891లో ఓ వ్యక్తిని ప్రేమించింది. అయితే అతనికి అప్పుడే పెండ్లి చేసుకునే ఉద్దేశం లేదు. అయినా బలవంతంగా మనువాడింది. ఆ చర్యతో మారియాను బంధువులు, చర్చి పెద్దలు బహిష్కరించారు. డొ కోర్డెరో గ్రామానికి వచ్చింది నోయివా. అక్కడే స్థిరపడింది. అనంతరం పురుషాధిక్యత లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఆ ప్రయత్నంలో విజయవంతం అయింది. అయితే, 1940లో వారి విధానాలు నచ్చని ఓ పాస్టర్ అక్కడ ఓ చర్చిని స్థాపించాడు. తర్వాత ఓ సొసైటీని ఏర్పాటుచేశాడు. ఆ గ్రామ మహిళలకు కొన్ని పరిమితులు విధించాడు. వాటివల్ల వారు మరింత పేదవారిగా మారారు. దీంతో ఆ చర్చిని కూలగొట్టి, తమకు నచ్చిన విధంగా మరో చర్చిని నిర్మించారు అక్కడి మహిళలు. తమకంటూ కొన్ని ఆచారాలు, పద్ధతులు, నిబంధనలు పెట్టుకున్నారు. వాటిని అతిక్రమించడానికి వీలు లేదు.

### మూడు షరతులు..

ఇక్కడి అమ్మాయిలను పెండ్లి చేసుకోవాలంటే.. ముఖ్యంగా మూడు షరతులు. ఏ ఒక్కటి అతిక్రమించినా మళ్లీ ఇంటిబాట పట్టాల్సిందే. ఇంతకీ ఆ కండిషన్లు ఏమిటంటే? ఒకటి.. వంట. రెండు.. అంట్లు తోమడం, బట్టలు ఉతకడం. మూడు.. టాయిలెట్ కడగడం. 'ఓసోస్! అదెంత పని. అవన్నీ మాకు వచ్చు కదా' అంటారేమో.. ఆ మూడింటినీ మీ ఒంట్లో సత్తువ ఉన్నంత కాలం చేయాలి. అక్కడి అమ్మాయిలు స్వతంత్రులు. ఏ పనిచేసినా ఆలూమగలు కలిసే చేయాలి. లింగ భేదం ఉండదు. ఏ బాధ్యతైనా సమానంగా పంచుకోవాల్సిందే. అమ్మాయి వంట చేస్తే, అబ్బాయి కూరగాయలు తరగాలి. అబ్బాయి వంట చేస్తే అమ్మాయిలు స్వచ్ఛందంగా కాయగూరలు తరుగుతారు. ఎన్ని బట్టలున్నా ఇద్దరూ కలిసే ఉతకాలి. టాయిలెట్ క్లీనింగ్ బాధ్యత మాత్రం అబ్బాయిలదే. స్వేచ్ఛగా బతకడం వారికి పుట్టుకతో వచ్చిన హక్కు. అలా అని విశృంఖలత్వం ఉండదు. ఎవరికి ఎవరూ యజమాని కాదు. మరొకరికి బానిసలు కానేకారు. సమానత్వం వారి నినాదం.

### శ్రమైక జీవనం..

నోయివా డొ కోర్డెరో గ్రామంలోని అమ్మాయిలు స్వేచ్ఛాజీవులు. వారి జీవన విధానంఆసక్తికరం. అక్కడ ఏ అమ్మాయి ఇల్లు కట్టుకోవాలనుకున్నా.. మిగతావారంతా ఆ పనిలో పాల్గొంటారు. వ్యవసాయమే వీరి జీవనాధారం. పొలంలో తలో పనిచేస్తారు. పంట పండించడం మొదలు, ఫలసాయాన్ని 60 మైళ్ల దూరంలోని మార్కెట్‌కు తరలించడం వరకూ ఒకరికొకరు సాయపడుతుంటారు. ఉపాధి కోసం సొంత వ్యాపారాలూ ప్రారంభించారు. అయినా సరే, వేకువజామునే లేచి పొలాలకు వెళ్తారు. స్వీట్‌కార్న్, మిరియాలు, బెండకాయలు, చింత పండు ప్రధాన పంటలు. పరస్పర ప్రేమ, గౌరవం, అందమైన కుటుంబం.. ఆ మగువల ఆశలు! ఆ కలల్ని నిజం చేస్తామని మాటివ్వగలిగితే.. కల్యాణ ప్రాప్తిరస్తు!

# అప్పుడే మనం ఓడిపోయినట్లు విరాట్ కోహ్లీ ఆసక్తికర ట్వీట్



ఆస్ట్రేలియాతో వన్డే సిరీసు ముందు భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పోరాటం ఆపాలని ఎప్పుడైతే నిర్ణయించుకుంటామో. అప్పుడే మనం ఓడిపోయినట్లు' అంటూ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇప్పటికే టెస్టులు, టీ20ల నుండి రిటైర్ అయిన ఈ స్టార్ 2027 వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగుతారా..? లేక మధ్యలోనే రిటైర్ అవుతారా? అన్న చర్చ నడుస్తోంది. అక్టోబర్ 19న పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరిగే తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ పోస్టు పెట్టడం ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉండగా.. భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరుగనున్నది. భారత జట్టు ఈ నెల 15న రెండు బ్యాచ్‌లుగా ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్తుంది. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రాకరం.. మొదటి బృందంలో ఆటగాళ్లు ఉదయం విమానంలో బయలుదేరి వెళ్తారు. రెండో బృందం సాయంత్రం వెళ్తుంది. బిజినెస్ క్లాస్ టిక్కెట్ల లభ్యత, ప్రయాణ ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చాలా రోజుల తర్వాత కోహ్లీ భారత జట్టు తరపున మైదానంలోకి బరిలోకి దిగుతుండడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'వెల్‌కమ్ బ్యాక్ కింగ్' అంటూ హ్యాష్‌ట్యాగ్‌మీడియాలో ట్రెండ్ అయ్యింది.

# వెనక్కి వచ్చేసిన స్టార్ ఆల్‌రౌండర్ శివం దూబేకు ఏమైంది




టీమిండియా ఆల్‌రౌండర్ శివం దూబే తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టూరుకు రెండు వారాల ముందు అతనికి వెన్ను నొప్పి వచ్చినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలిసింది. అక్టోబర్ 29 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్‌కు భారత జట్టులో శివం దూబే ఉన్నాడు. వాస్తవానికి శివం దూబే ముంబై జట్టు తరపున రంజీలో ఆడాల్సి ఉన్నది. జమ్మూకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు కొన్ని రోజుల క్రితం దూబే జమ్మూకు వెళ్లాడు. కానీ అక్కడ ఉన్న కోల్డ్ తెలుస్తోంది. ప్రాక్టీస్ సమయంలో అతని వెన్ను పట్టేసినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. గాయం తీవ్రం కాకముందే ముంబై జట్టు జాగ్రత్త పడింది. దీంతో అతను మంగళవారం తిరిగి ముంబై చేరుకున్నాడు. మెడికల్ టీమ్ ఇచ్చిన సలహా మేరకు దూబే రెస్టు తీసుకోనున్నాడు. ఆసీస్ టూరుకు ప్రకటించిన 16 మంది సభ్యుల టీ20 బృందంలో శివం దూబే ఉన్నాడు. అయితే ఆ భారీ టూరుకు ముందే దూబేకు గాయం కావడం కొంత ఆందోళనకరంగా కనిపిస్తున్నది. కానీ ఆ సిరీస్ ప్రారంభం కావడానికి ముందే దూబే మళ్లీ ఫిట్ అవుతాడని ఓ మీడియా తన కథనంలో తెలిపింది. ఈ వారం చివరలోగా శివం దూబే ఫిట్ అయ్యే ఉన్నట్లు ముంబై టీమ్ నిపుణులు చెబుతున్నారు

# 16,400 కోట్ల సామ్రాజ్యం కూలింది ఐపీఎల్ బ్రాండ్ విలువ పతనం




: ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ.82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ.76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీడీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది.ఐపీఎల్‌కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది.బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీల విలీనం: 2024లో ప్రముఖ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.రియల్ మనీ గేమింగ్ యాప్స్‌పై నిషేధం: భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించింది. ఐపీఎల్‌కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ వ్యవస్థకు రూ. 16,400 కోట్ల దెబ్బఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్‌కు కాస్త ఆందోళన కలిగించే అంశమే. .

# అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలు



న్యూఢిల్లీ: భారత్‌లో మరో అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా నిలవడం దాదాపు ఖరారైంది. 2030వ సంవత్సరంలో జరిగే ఈ క్రీడలకు అహ్మదాబాద్‌ను ఎంపిక చేయాలని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వహణ) బోర్డు ప్రతిపాదన చేసింది. వచ్చే నెల 26న స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ జనరల్ అసెంబ్లీలో దాదాపు పూర్తి సభ్యదేశాల అంగీకారంతో వేదిక ఖరారవుతుంది. ఇక ఈ క్రీడల ఆతిథ్యం కోసం నైజీరియాలోని అబూజా నగరం కూడా పోటీపడుతున్న విషయం తెలిసిందే. అయితే నైజీరియా 2034లో ఈ క్రీడల నిర్వహణకు వ్యూహాలు రూపొందించేందుకు తాము సహకరిస్తామని బోర్డు ఈ సందర్భంగా తెలిపింది. దీంతో భారత్‌కు ఆతిథ్య హక్కులు అప్పగించడం లాంఛనమేనని భావించాలి. కాగా 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు గతేడాది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి భారత్ తమ ఆసక్తి వ్యక్తీకరణ లేఖను అందించిన సంగతి తెలిసిందే. ఈ కామన్వెల్త్ క్రీడల కేటాయింపు జరిగితే అది ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో భారత్‌కు ఎంతో ఉపయుక్తమవుతుంది. ఒలింపిక్స్, ఆసియా క్రీడల తర్వాత క్రీడారంగంలో మూడో అతిపెద్ద ఈవెంట్‌గా కామన్వెల్త్ క్రీడలు భాసిల్లుతున్నాయి. కామన్వెల్త్ క్రీడలు మొదటి సారిగా 1930లో కెనడా వేదికగా జరిగాయి. అహ్మదాబాద్ ఈవెంట్‌తో ఈ మెగా క్రీడలు వందేళ్లు పూర్తి చేసుకోనుండడం విశేషం.

# దీపావళికి ముందే భగ్గుమంటున్న వెండి ధర




పండుగ సీజన్ వచ్చేసింది. ఒక వైపు బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. వెండి ధరలు పెరగడం వల్ల సామాన్యుల కళ్లలో ఆనందం కనుమరుగైపోతుంది. మంగళవారం స్పాట్ మార్కెట్‌లో వెండి పని ధర కిలోగ్రాముకు రూ. 1 లక్ష 90 వేలకు చేరుకుంది. అయతే వెండితో తయారు చేసిన వస్తువుల మరింత పెరిగిపోయాయి. ముందే వెండి భారీగా పెరుగుతుండటం, అందులో వెండి వస్తువుల తయారీ ఖర్చులు పెరగడంతో మరింత భారం ఏర్పడుతోంది.వెండి ఎందుకు నిరంతరం ఖరీదైనదిగా మారుతోంది? ప్రపంచవ్యాప్తంగా వెండికి డిమాండ్ వేగంగా పెరగడంతో ఈ రోజుల్లో వెండి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, సౌర ఫలకాల తయారీలో వెండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధరలు పెరగడానికి ఇదే కారణం. భారతదేశంలో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. భారతదేశంలో వెండి ధరలు ఇప్పుడు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం డిమాండ్‌లో పరిశ్రమ వాటా దాదాపు 60 నుండి 70 శాతం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారువిధానం భారతదేశంలో డిమాండ్ పెరగడం, సరఫరా తగ్గడం వల్ల వెండి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. పర్పుల్ జ్యువెల్స్‌కు చెందిన నితేష్ జైన్ ప్రకారం, "ప్రస్తుతం మార్కెట్లో వెండికి గణనీయమైన కొరత ఉంది. ఇది దీపావళి వల్ల మాత్రమే కాదు. కేంద్ర బ్యాంకులు, ప్రభుత్వాలు కూడా కొనుగోళ్లు చేస్తున్నాయి. అంతేకాకుండా భవిష్యత్ ధరలను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలు ముందుగానే బుకింగ్ చేసుకుంటున్నాయి. అందుకే వెండి పెరుగుతోంది. ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది."అని అన్నారు.భారతదేశంలో వెండి ధర ఎంత పెరుగుతుంది?ప్రస్తుతం భారతదేశంలో చెన్నైలో వెండి అత్యంత ఖరీదైనది. ధర కిలోకు రూ.2.07 లక్షలకు చేరుకుంది. ఇంతలో ఢిల్లీతో సహా ఇతర ప్రధాన మార్కెట్లలో, వెండి కిలోకు దాదాపు ?1.90 లక్షలకు అమ్ముడవుతోంది. నితేష్ అంచనా వేసినట్లుగా వెండి ధరలు 23% పెరిగితే చెన్నైలో అది కిలోకు రూ.2.54 లక్షలకు చేరుకుంటుందన్నారు. ఇక రానున్న రోజుల్లో వెండి ధర రూ.2.74 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

# లక్షలాది మంది ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలు ఖాళీ





పాక్షిక ఉపసంహరణలను సులభతరం చేస్తామని %జూఖీూ ?%?హామీ ఇచ్చినన విషయం తెలిసిందే. అయితే పీఎఫ్ డబ్బులను వందశాతం ఉపసంహరించుకునేందుకు అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో చాలా మంది ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలో డబ్బులు లేకుండా ఖాళీగా ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏ ఉద్యోగి అయినా ఆందోళన చెందాల్సిన గణాంకాలను విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం, దాదాపు 50% మంది ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సమయంలో వారి ఖాతాల్లో రూ.20,000 కంటే తక్కువ డబ్బు కలిగి ఉన్నారు. దాదాపు 75% మంది ఉద్యోగుల %ూఖీ% ఖాతా బ్యాలెన్స్ రూ.50,000 కంటే తక్కువ. ఇంతలో 87% మంది సభ్యులు పదవీ విరమణకు చేరుకున్నప్పటికీ రూ.1 లక్ష కంటే తక్కువ డబ్బును కలిగి ఉన్నారు. ఈ పరిస్థితి చాలా మంది తమ వృద్ధాప్యానికి తగినంత పొదుపు చేయడం లేదని నిరూపిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. చిన్న అవసరాల కోసం తరచుగా డబ్బును ఉపసంహరించుకునే అలవాటు వారి పదవీ విరమణ నిధులను క్షీణింపజేస్తోంది. ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించడానికి ఇప్పుడు నియమాలను మార్చారు.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగులలో పొదుపును ప్రోత్సహించడానికి, పదవీ విరమణ నిధులను బలోపేతం చేయడానికి అనేక ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. అకాల ఉపసంహరణకు సంబంధించిన నియమాలు అత్యంత ముఖ్యమైన మార్పు.ఇప్పుడు ప్రతి పీఎఫ్ ఖాతాలో కనీసం 25% బ్యాలెన్స్ ఉండాలి. దీని అర్థం మీరు మీ ఖాతాను పూర్తిగా ఖాళీ చేయలేరు. పూర్తి ఉపసంహరణ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి ఉంటుంది. మీరు ఉద్యోగం నుండి నిష్క్రమించిన తర్వాత మీ ఉపసంహరించుకోవాలనుకుంటే ఇప్పుడు మీరు 2 నెలలు కాకుండా 12 నెలలు వేచి ఉండాలి.పెన్షన్ ఉపసంహరణలు మరింత కష్టతరం చేశాయి:పెన్షన్ ఫండ్ ఉపసంహ˘ణల కోసం వేచి ఉండే కాలాన్ని రెండు నెలల నుండి 36 నెలలు లేదా మూడు సంవత్సరాలకు పెంచారు. 75% పెన్షన్ స్కీమ్ సభ్యులు తమ నిధులని ్నంటినీ వెంటనే ఉపసంహరించుకుం టారు. వారి వృద్ధాప్యం అసురక్షితంగా మారుతుంది.

# దీపావళి షాపింగ్.. క్రెడిట్, డెబిట్ కార్డులలో దేంతో షాపింగ్ చేస్తే ఎక్కువ డబ్బు సేవ్ అవుతుంది




దీపావళి దగ్గరికి వస్తుందంటే.. షాపింగ్ టైమ్ నడుస్తున్నట్లే. కొత్త బట్టలు, బంగారు ఆభరణాలు, ఇంట్లో వస్తువులు కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఈ పండగ సీజన్లో అమ్మకందారులు.. వివిధ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులుపై మంచి మంచి డిస్కౌంట్లు ఇస్తుంటారు. దీపావళి దగ్గరికి వస్తుందంటే.. షాపింగ్ టైమ్ నడుస్తున్నట్లే. కొత్త బట్టలు, బంగారు ఆభరణాలు, ఇంట్లో వస్తువులు కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఈ పండగ సీజన్లో అమ్మకందారులు.. వివిధ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులుపై మంచి మంచి డిస్కౌంట్లు ఇస్తుంటారు.దీంతో చాలా మంది క్రెడిట్ కార్డులు వాడి షాపింగ్ చేస్తుంటారు. అలాగే మరికొంత మంది డెబిట్ కార్డులు, యూపీఐలతో షాపింగ్ చేస్తారు. మరి ఈ దీపావళికి క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ దేనితో షాపింగ్ చేస్తే లాభం అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..దీంతో చాలా మంది క్రెడిట్ కార్డులు వాడి షాపింగ్ చేస్తుంటారు. అలాగే మరికొంత మంది డెబిట్ కార్డులు, యూపీఐలతో షాపింగ్ చేస్తారు. మరి ఈ దీపావళికి క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, యూపీఐ దేనితో షాపింగ్ చేస్తే లాభం అనేది ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.డెబిట్ కార్డులు.. డెబిట్ కార్డులు మీ బ్యాంక్ ఖాతా నుండి నేరుగా డబ్బును తీసివేస్తాయి. అవి మీ బడ్జెట్ పరిధిలో ఉండటానికి, అప్పులను నివారించడానికి అనువైనవి. వడ్డీ ఛార్జీలు లేవు. అందుబాటులో ఉన్న నిధులకే ఖర్చును పరిమితం చేయడం ద్వారా బడ్జెట్ రూపకల్పనలో సహాయం చేయండి. పరిమిత రివార్డులు, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు. %ఖూ×% చెల్లింపులు పెరగడం వల్ల వినియోగం తగ్గింది. రోజువారీ కొనుగోళ్లకు, ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకోవడానికి డెబిట్ కార్డులు ఉత్తమమైనవి. డెబిట్ కార్డులు: , యాక్సిస్, ఇతరులు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తున్నాయి. డెబిట్ కార్డులు రోజువారీ ఖర్చులకు, బడ్జెట్‌లో ఉండటానికి మంచివి.డెబిట్ కార్డులు.. డెబిట్ కార్డులు మీ బ్యాంక్ ఖాతా నుండి నేరుగా డబ్బును తీసివేస్తాయి. అవి మీ బడ్జెట్ పరిధిలో ఉండటానికి, అప్పులను నివారించడానికి అనువైనవి. వడ్డీ ఛార్జీలు లేవు. అందుబాటులో ఉన్న నిధులకే ఖర్చును పరిమితం చేయడం ద్వారా బడ్జెట్ రూపకల్పనలో సహాయం చేయండి. పరిమిత రివార్డులు, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు. చెల్లింపులు పెరగడం వల్ల వినియోగం తగ్గింది. రోజువారీ కొనుగోళ్లకు, ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకోవడానికి డెబిట్ కార్డులు ఉత్తమమైనవి. డెబిట్ కార్డులు: యాక్సిస్, %=దూ% ఇతరులు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపును అందిస్తున్నాయి. డెబిట్ కార్డులుక్రెడిట్ కార్డులు.. క్రెడిట్ కార్డులు మీరు ఒక నిర్దిష్ట పరిమితి వరకు డబ్బును అప్పుగా తీసుకోవడానికి అనుమతిస్తాయి, మీరు దానిని తరువాత తిరిగి చెల్లిస్తారు. చాలా కార్డులు ముఖ్యంగా పండుగ సీజన్లలో రివార్డులు, క్యాష్‌బ్యాక్, డిస్కౌంట్‌లను అందిస్తాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తున్నాయి. వివిధ కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లు కూడా ఉంటాయి. అధిక విలువ కలిగిన వస్తువులకు ఆప్షన్ కూడా ఉంటుంది. ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు లేదా బహుమతులు వంటి పెద్ద వస్తువులకు క్రెడిట్ కార్డులు ఉత్తమమైనవి. క్రెడిట్ కార్డులు: వంటి బ్యాంకులు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్లు, 0 డౌన్‌పేమెంట్ అందిస్తున్నాయి.క్రెడిట్ కార్డులు.. క్రెడిట్ కార్డులు మీరు ఒక నిర్దిష్ట పరిమితి వరకు డబ్బును అప్పుగా తీసుకోవడానికి అనుమతిస్తాయి, మీరు దానిని తరువాత తిరిగి చెల్లిస్తారు. చాలా కార్డులు ముఖ్యంగా పండుగ సీజన్లలో రివార్డులు, క్యాష్‌బ్యాక్, డిస్కౌంట్‌లను అందిస్తాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తున్నాయి. వివిధ కొనుగోళ్లపై రివార్డ్ పాయిం ట్లు కూడా ఉంటాయి. అధిక విలువ కలిగిన వస్తువులకు ఆప్షన్ కూడా ఉంటుంది. ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు లేదా బహుమతులు వంటి పెద్ద వస్తువులకు క్రెడిట్ కార్డులు ఉత్తమమైనవి. క్రెడిట్ కార్డులు: వంటి బ్యాంకులు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్లు, 0 డౌన్‌పేమెంట్ %జువీ×% అందిస్తున్నాయి.

# ధనత్రయోదశి ముందు.స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు



ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. ధన త్రయోదశి ముందు బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,31,410గా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,21,690 వద్ద కొనసాగుతోంది. మరోవైపు వెండి ధరలు మళ్లీ పెరిగాయి. నిన్న హైదరాబాద్‌లో రూ. రూ.1.82 లక్షలకు తగ్గిన కిలో వెండి.. ఇవాళ రూ.1,86,000గా ఉంది.2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది.

# తిలక్ వర్మ కటౌట్ తో మెగాస్టార్ బిగ్ సర్‌ప్రైజ్

షూటింగ్ సెట్ అంటే లైట్స్, కెమెరా, యాక్షన్ అనే హడావుడి ఉంటుంది. కానీ, ‘మన శంకర వరప్రసాద్ గారు’ సెట్‌లో ఆ రోజు సీన్ రివర్స్ అయింది. సినిమా హంగామాను పక్కనపెట్టి, క్రికెట్ ఫీవర్ నడిచింది. దానికి కారణం, మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ యంగ్ క్రికెట్ సెన్సేషన్ తిలక్ వర్మకు ఇచ్చిన స్వీట్ సర్‌ప్రైజ్. ఇది చూశాక, చిరును ఎందుకు ‘బాస్’ అంటారో మరోసారి క్లియర్‌గా అర్థమైంది. ఇది కేవలం ఒక అభినందన కాదు, ఒక లెజెండ్ చూపించిన క్లాస్. చిరంజీవి ఎప్పుడూ కూడా టాలెంట్ ఉన్న వారికి తనదైన మద్దతు ఇస్తుంటారు. అవసరమైతే వారు మరో రేంజ్ కు వెళ్లేలా సపోర్ట్ చేస్తారు. ఇక ఆసియా కప్‌లో పాక్‌పై తిలక్ వర్మ ఆడిన ఇన్నింగ్స్‌కు దేశం మొత్తం ఫిదా అయిన విషయం తెలిసిందే. ఇక మెగాస్టార్ కూడా తిలక్ ఆటపై ఇదివరకే ప్రశంసలు కురిపించారు. ఇక ఆ కుర్రాడిని తన సెట్‌కు పిలిచి, పర్సనల్‌గా అభినందించాలని ఫిక్స్ అయ్యారు. ఇది కేవలం క్రీడలను గౌరవించడమే కాదు, కరెక్ట్ టైమ్‌లో కరెక్ట్ టాలెంట్‌ను గుర్తించి ఇచ్చే మెగా కిక్. సెట్‌లోకి తిలక్ ఎంటర్ అవ్వగానే, మొత్తం వైబ్ మారిపోయింది. చిరు అతన్ని ఎంతో ఆప్యాయంగా పలకరించి, శాలువాతో సత్కరించారు. అసలు సిసలైన మూమెంట్ అప్పుడు వచ్చింది. తిలక్ కెరీర్‌కే హైలైట్‌గా నిలిచే విన్నింగ్ షాట్‌ను ఒక మైండ్‌బ్లోయింగ్ పెయింటింగ్‌గా మార్చి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ తర్వాత కేక్ కటింగ్, నయనతార, అనిల్ రావిపూడి, నిర్మాతల అప్లాజ్.. ఆ మూమెంట్ నెక్స్ట్ లెవెల్. ఈ సర్‌ప్రైజ్ తిలక్ వర్మకు ఎలాంటి బూస్ట్ ఇస్తుందో మాటల్లో చెప్పలేం. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు ఏకంగా మెగాస్టార్ నుంచి ఇలాంటి రెస్పెక్ట్ దొరకడం అంటే, అది అతని కాన్ఫిడెన్స్‌ను స్కై లెవెల్‌కి తీసుకెళ్తుంది. ఇది అతని పర్ఫార్మెన్స్‌పై ఖచ్చితంగా పాజిటివ్ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇక తిలక్ వర్మను మెగాస్టార్ ఇదివరకే కలిశారు. గతంలో టీ20



వరల్డ్ కప్ ఫైనల్స్ లో కూడా పక్కనే కూర్చుని అతనితో మ్యాచ్ చూశారు. ఇక మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ‘మన శంకర వరప్రసాద్ గారు’ సంక్రాంతికి రిలీజ్ కానుంది. ఫ్యాన్స్‌కు కావాల్సిన వింటేజ్ చిరును, ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌ను, గ్రేస్‌ను ఈ సినిమాలో పక్కాగా చూపిస్తానని అనిల్ రావిపూడి మాటిచ్చాడు. దానికి శాంపిల్‌గా వచ్చిన ‘మీసాల పిల్ల’ పాట ఇప్పటికే యూట్యూబ్‌లో నేషనల్ వైడ్ సెన్సేషన్ క్రియేట్ చేసి, సినిమాపై అంచనాలను స్కై లెవెల్‌కి తీసుకెళ్లింది. సుస్మిత కొణిదెల, సాహు గారపాటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా వెంకటేష్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు.



# పెద్ది ఆ ఛాన్స్ ఇవ్వొద్దంటున్న చరణ్..!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్దితో పెద్ద టార్గెట్ నే పెట్టుకున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి కపూర్ నటిస్తుంది. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు పెద్దితో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తుంది. దేవర ఎన్టీఆర్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసినా కూడా జాన్వి కపూర్ పోర్షన్ మాత్రం ఆమెకు ఏమాత్రం యూజ్ అవ్వలేదు. అందుకే అమ్మడు పెద్ది మీద చాలా హోప్స్ తో ఉంది. బుచ్చి బాబుకి చరణ్ రూల్స్.. ఐతే పెద్ది సినిమా విషయంలో బుచ్చి బాబుకి చరణ్ కొన్ని రూల్స్ ని పెట్టాడట. సినిమా అనుకున్న విధంగా చేసేలా కంఫర్ట్ జోన్ సిద్ధం చేసిన చరణ్ సినిమా బాగా వస్తుందని మధ్యలో ఆపేసి రెండో పార్ట్ కూడా చేద్దామని ప్లానింగ్ వద్దని అన్నాడట. బుచ్చి బాబుకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన చరణ్ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో ఒక సినిమాగానే ముగించమని చెప్పాడట. ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో రెండు భాగాలు అన్నది ప్యాషన్ అయ్యింది. ఐతే అందులో కొన్ని పార్ట్ 2 కావాల్సిందే అనిపించేలా ఉండగా మరికొన్ని మాత్రం అసలు ఈ సినిమా రెండు భాగాలు అవసరమా అన్నట్టు ఉంటున్నాయి. అందుకే అలాంటి రిస్క్ తీసుకోకుండా పెద్ది సినిమాను పార్ట్ 1 అండ్ 2 అనేలా కాకుండా ఒకే సినిమాగా తెరకెక్కించాలని చెప్పాడట. చరణ్ సజెషన్స్ ని బుచ్చి బాబు కూడా చాలా పాజిటివ్ గా రిసీవ్ చేసుకున్నాడని తెలుస్తుంది. స్టార్ సినిమాలు రెండు భాగాలు.. బుచ్చి బాబు చరణ్ ఈ కాంబోలో వస్తున్న పెద్ది మరోసారి చరణ్ స్టామినా ఏంటో తెలిసేలా చేస్తుందని అంటున్నారు. సినిమాకు రెహమాన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సినిమా రేంజ్ పెంచేస్తాయని అంటున్నారు. సో పెద్ది ప్లానింగ్ చూస్తే చరణ్ రేంజ్ మరోసారి గ్లోబల్ రేంజ్ రీచ్ అయ్యేలా వస్తుందనిపిస్తుంది.

# తెలుగు బిగ్ బాస్ రియాల్టీ షోపై పోలీసులకు ఫిర్యాదు




తెలుగులో ప్రసారమవుతున్న ప్రముఖ రియాలిటీ షో ‘బిగ్ బాస్’ మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఈ కార్యక్రమం అశ్లీలతను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది.

సిద్దిపేటకు చెందిన కమ్మరి శ్రీనివాస్, బి. రవీందర్ రెడ్డి అనే ఇద్దరు యువకులు ఈ ఫిర్యాదు చేశారు. బిగ్ బాస్ షోలో ప్రసారమయ్యే కంటెంట్ కుటుంబంతో కలిసి చూసేలా లేదని, యువతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ షో ద్వారా సమాజానికి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వారు ఆరోపించారు.

గతంలోనూ బిగ్ బాస్ షోపై పలు సందర్భాల్లో విమర్శలు వచ్చాయి. అయితే, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# సంయుక్త ‘బ్లాక్ గోల్డ్’ కథ ..!



మలయాళి ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో దాదాపు అర డజను తెలుగు సినిమాలు ఉండటం విశేషం. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలను సైతం ఈమె చేస్తోంది. సంయుక్త మీనన్ చివరగా 2023లో డెవిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత ఏడాది లవ్ మీ సినిమాలో నటించినప్పటికీ అది గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే. అంటే దాదాపు రెండేళ్లుగా సంయుక్త మీనన్ నటించిన సినిమాలు రాలేదని చెప్పాలి. ఆ గ్యాప్‌ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సంయుక్త మీనన్ ఫిల్ చేసే విధంగా వరుస సినిమాలకు కమిట్ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో అఖండ 2, స్వయంభూ సినిమాలు ఉన్నాయి. ఇవి కాకుండా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న సినిమాను కూడా సంయుక్త చేస్తుంది. యోగి దర్శకత్వంలో సంయుక్త మీనన్ తెలుగులో ఈమె కొత్తగా యోగి దర్శకత్వంలో ఒక సినిమాకు కమిట్ అయింది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన చింతకాయల రవి సినిమాకు దర్శకత్వం వహించిన యోగి మళ్లీ ఇన్నాళ్లకు ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిందని, దాదాపుగా సగం షూటింగ్ పూర్తి అయిందనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. తాజాగా ఈ సినిమాకు బ్లాక్ గోల్డ్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. టైటిల్‌కి తగ్గట్లుగా ఈ సినిమా కథాంశం ఉంటుందని, సినిమాకు ఈ టైటిల్ సరైన నిర్ణయం అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. అందుకే ఈ టైటిల్ విషయంలో మేకర్స్ తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బ్లాక్ గోల్డ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ చాలా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సంయుక్త ఇప్పటి వరకు పోషించిన పాత్రలతో పోల్చితే ఈ సినిమాలోని పాత్ర చాలా విభిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుందని అంటున్నారు. పైగా సంయుక్త మీనన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా బలమైన పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. కేవలం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఈ లేడీ ఓరియంటెడ్ మూవీ ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. బ్లాక్ గోల్డ్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లేదా అంతకంటే ముందే వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# మీరూ సినిమా మీదే బతుకుతున్నారు..

## ‘బుక్ మై షో’పై బన్నీ వాసు ఆగ్రహం



ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ సంస్థ ‘బుక్ మై షో’పై టాలీవుడ్ నిర్మాత బన్నీ వాసు సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా టికెట్లు అమ్మే యాప్‌లో అసలు రేటింగ్స్ ఎందుకు పెడుతున్నారంటూ ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఈ విధానం వల్ల సినీ పరిశ్రమకు నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, సినిమాలకు సంబంధించి ఇప్పటికే జర్నలిస్టులు విశ్లేషణాత్మక రివ్యూలు ఇస్తున్నారని, అలాంటప్పుడు ప్రేక్షకులు ఇచ్చే రేటింగ్స్‌తో ప్రత్యేకంగా ప్రయోజనం ఏంటని ఆయన నిలదీశారు. టికెట్ కొనుగోలు చేసే సమయంలోనే ఒక సినిమా బాగుంది, బాగాలేదు అని రేటింగ్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. “‘మీరు కూడా సినిమా మీదే ఆధారపడి వ్యాపారం చేస్తున్నారు కదా? ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి’ అంటూ బుక్ మై షో యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు. ఈ రేటింగ్స్ కారణంగా సినిమా నిర్మాత నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బన్నీ వాసు చేసిన ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com